
5763

# ప్రబుద్ధాంధ్ర



౭ ౧౫ మెయి ౧౯౩౬ ౮

వార్షిక సంచికతో చందా ౧-౮-౦

సంపాదకుడు

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

# వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

292, ఎస్ప్లనేడ్ చెన్నపురి

## ఆంధ్రవచనభారతము

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదిసభాపర్వముల సంపుటము ప్రతి 1-కి రూ. | 2 | 8 | కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు ప్రతి 1-కి రూ. | 2 | 8 |
| ఆరణ్యపర్వము ,, | 2 | 8 | శాంతిపర్వము | 4 | 0 |
| విరాటోద్యోగపర్వములు ,, | 2 | 8 | అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు | 4 | 0 |
| భీష్మద్రోణపర్వములు ,, | 4 | 0 | | | |

పూర్తిసెట్టు నొకేమారు కొన్నచో రూ. 20—0—0

## అరువది సంవత్సరముల దృగ్గణితపంచాంగము

మదరాసు గవర్నమెంటువారి ప్రోత్సాహ ప్రథమసహాయ జ్యోతిషసిద్ధాంతి శ్రీమాన్ పీ. రాఘవాచార్యులు, వీరి కుమారులు శ్రీ. పీ. రామస్వామయ్యంగార్లచే గుణింపఁబడిన ప్రభవాదులు గడచిన క్షయసంవత్సరము వఱకుఁగల యరువదిసంవత్సరముల పంచాంగములను ఒక్కటేసంపుటముగా ముద్రించి గ్రంథరూపమున చక్కఁగ ప్రచురించినారము. 8 0

**ఇండియన్ పీనల్ కోడ్ :—** అను ఇండియాదేశపు శిక్షాస్మృతి 1860-వ సం॥పు 45-వ ఆక్టు. 4 0

**గ్రామమునసపు మణియగారు స్పెషల్ టెస్టుపరీక్షాప్రశ్నోత్తరములు :—** 1, 2 భాగములు చేరియున్నది. 1 8

**గ్రామోద్యోగస్థుల మాన్యుయల్ :—** అనఁగా మునసబు, మణియగారు, కరణముల మాన్యుయల్. 2 0

**క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ :—** 1898-వ సం॥రపు నెం 5 రు ఆక్టు. 5 0

**మదరాసు హిందూమత ధర్మాదాయముల ఆక్టు :—** ఈయది హిందూమతసంబంధములు ధర్మాదాయములు చక్కఁగా పరిపాలింపఁబడవలయుననెడి యుద్దేశముతో మదరాసు శాసననిర్మాణసభవారిచే 1927-వ సంవత్సరమున 2-వ నెంబరు ఆక్టుగా శాసింపఁబడినది. 2 0

షరా :—ఐదురూపాయలకు మించినవెలగల గ్రంథములకు ఆర్డరు యిచ్చువారు సగము సొమ్ము ముందుగా పంపవలెను. పుస్తకములప్యాకెట్లు భారీవియైతే, పోస్టుపార్సలుద్వారా తెప్పించుకొనుటకంటె రైల్వేపార్సలుగా తెప్పించుకొనిన సాధారణముగా లాభము కావున సమీపపు రైలుస్టేషను పేరును ఆర్డరున వ్రాయవలెను. అడ్వాన్సు పంపనిది రైల్వే పార్సలుగా బుక్కులు పంపఁబడవు.

**వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్**

292, ఎస్ప్లనేడ్ చెన్నపురి

బ్రాంచీలు :—రాజమండ్రి, బెజవాడ, విశాఖపట్టణము

## రజతచంద్రోదయము

మంచి రసాయనము. ప్రమేహములు, నిశ్శక్తి, నిస్సత్తువ తగ్గించును. దప్పి, తాపము, అరుచి, గుండెలలో మంట, పైత్యవికారములు, ఛర్ది పోనాడును. శరీర మెప్పుడును ఉష్ణముగా నుండువారికి చాల మంచిది. శుక్లనష్టమును కట్టి వీర్యవృద్ధి శరీరపుష్టి కలిగించును. జీర్ణజ్వరములలో ఉపయోగకరము. తులము ౪—౦—౦

## వాతవిధ్వంసి

బాలెంతలకు చాలమంచిది. సూతికావ్యాధులలో చాలపని చేయును. వాతజ్వరములయందును, సన్నిపాతములయందును గొప్ప శక్తిని చూపును. గ్రహణి, శూల, అపస్మారము, మాంద్యము మున్నగు అనేక వ్యాధులను జయించును. తులము ౩—౦—౦

## సూర్యావర్తి

కేవల పైత్యవికారములను, వాతపైత్యములను తగ్గించుటలో ఇది పేరుపొందినది. ఛర్ది, ఎక్కిళ్లు, దగ్గు, అగ్నిమాంద్యము, అరోచకము ఆమ్లపిత్తము, శరీరము తిరుగుట, గుండెదడ, రక్తవాంతులు వగైరాలకును మంచిమందు. తులము ౨—౦—౦

## సిందూరభూషణము

గర్భవతుల కుపయోగకరము. ఛర్ది అన్నహితవు లేకుండుట, జ్వరము తాపము. ఉడుకు, పైత్యము, గుండెలలో, మంట మున్నగు బాధలను తగ్గించును. తులము ౨—౦—౦

## బలారిష్టము

వాతవ్యాధులకు చక్కని ఔషధము. ౮౦ వాతములమీదను చాల పనిచేయును. వాతగజాంకుశముతోగాని, మహాయోగరాజ గుగ్గులుతో గాని జతచేసి వాడినచో గొప్పఔషధములు వాపని లోటుండదు. అగ్నివృద్ధి, జీర్ణశక్తి, కలిగించును. పౌను ౧—౮—౦

## జీరకాద్యరిష్టము

బాలెంతరాండ్ర పాలిటి చింతామణి. అమృతోపమాన మగు నీయౌషధము బాలెంతలకు సంభవించు అతిసారము, గ్రహణి, ఆకలి లేమి, అజీర్తి, జ్వరము మున్నగు బాధలను శీఘ్రముగా తొలగించి పుష్టిచేయును. పౌను ౧—౮—౧

## రసరాట్టు

కంఠమున కెగదట్టిన శ్లేష్మమును దింపుటలో దీనికి ప్రత్యేకశక్తి కలదు. సన్నిపాతజ్వరములలో మంచిపనిచేయును. శ్వాసకాసల మీద బాగుగా నడచును. గుండెలబరువు తగ్గించును. చంటిపిల్లలు గల ప్రతియింట నుండతగినది,.. తులము ౨—౦—౦

## రజతలోహరసాయనం

కఫోద్రేకము నడచుటలో ప్రఖ్యాతిగన్నది. జీర్ణజ్వరములు, శ్వాసకాసలు, క్షయ, మేహవ్యాధులు, శూలలు, ఛర్ది, ఎక్కిళ్లు, పాండురోగము, నంజు, రక్తపిత్తము, గుండెలలోబరువు, పోట్లు, ఆయాసము శుక్రనష్టము, రక్తహీనత, తిమ్మెరలు, వాతవికారములు మున్నగు అనేక బాధలను పోనాడును. పిల్లలకు సంజీవివంటిది. తు॥ ౪—౦—౦

## క్రవ్యాదరసము

కడుపునొప్పి, కడుపుఉబ్బరము, ప్రేగులరచుట, దప్పిక, అతిసారము, బంకవిరేచనములు, మున్నగు సకలాజీర్తిబాధలు తగ్గించును. జీర్ణశక్తినిచ్చి ఆకలి కరకరలాడించును. గురుపదార్థములను గూడ త్వరలో పచనము చేయును. తులము ౨—౦—౦

## వాతగజాంకుశము

౮౦ వాతములమీదను మంచి పని చేయును. ఊరుస్తంభవాతమున ప్రత్యేకప్రభావము చూపును. నరముల దౌర్బల్యమును వాతపునొప్పులను తగ్గించును. పండితసాంప్రదాయము ననుసరించి తయారు చేయబడినది. తులము ౧—౮—౦

## సన్నిపాతభైరవి

సకలజ్వరములను జయించును. సన్నిపాతములలో అమోఘముగా పనిచేయును. జ్వరాతిసారములను, గ్రహణిని కట్టును. దీని నెరుగనివారు దీనిని దగ్గర భద్రపరుచుకొననివారు నుండరు. తు॥ ౨—౦—౦

## కిరాతారిష్టము

జీర్ణజ్వరములకు చలిజ్వరములకు, మన్యపుజ్వరములకు ఇది అమోఘమైనది. ఇతరౌషధములకు లొంగని మొండి జ్వరములను గూడ ఇది జయించును. ప్లేగుజ్వరములలో చాల పని చేయును. చర్మవ్యాధులను తగ్గించును. అగ్నిదీప్తి నిచ్చును. రక్తమును శుభ్రపరుచును.

పౌను ౧—౮—౦

## అభయారిష్టము

మూలశంకలకు ప్రధానౌషధము. ఉదరములనుగూడ జయించును. మలబంధమును, మూత్రబంధమును విప్పును. జఠరదీప్తి కలిగించును. మూలవ్యాధులలో దీనిని బృహచ్చంద్రప్రభావటితో జతచేసినచో అతిశీఘ్రముగా సుఖము కలుగును. పౌను ౧—౮—౦

## లోహాసవము

ఇది జీర్ణజ్వరములయందును, జ్వరాతిసారమునందును చాల పని చేయును. జఠరదీప్తి కలిగించును. పాండురోగము, ఉబ్బు, గుల్మములు తొలగించును. ప్లీహాభివృద్ధిని తగ్గించి శూలను జయించును. అరుచి, గ్రహణి, శ్వాసకాసలు, మూలవ్యాధి తగ్గించును.

పౌను ౨—౦—౦

# నాలుగు కావలసినచోట రెండే చాలు

ఇదీ యిక్కడ ఉన్న చమత్కారం. ఇది గుర్తించిన వారు పూర్తిగా ఒక్క-రూపాయ ఖర్చుపెడితే గాని దొరకని వస్తువును ఎనిమిది అణాలకే పొందవచ్చు.

ఈ కొద్దిపాటి ఖర్చు వల్ల వచ్చే ఫలితం యేమిటంటే ?

రమారమీ,

## సానలు తీరిన యిరవై జాతిరత్నాలు

ఆంధ్రభాషలో ఉన్న సౌరభమూ,
ఆంధ్రజీవనంలో ఉన్న మాధుర్యమూ—
వీటి అనుభవంవల్ల కలిగే
అనిర్వచనీయ మైన బ్రహ్మానందమూ
పొందా లంటే ఇదొక్కటే చక్కని మార్గం.

ఇదంతా యేమిటో మీరిదివరకే చూసి ఉన్నారు ; కాని ఆలస్యం చేస్తున్నారు. అంతే.

## అయినా మళ్లీ చెబుతున్నాము
## శ్రీపాద
## సుబ్రహ్మణ్యశాస్త్రిగారి చిన్నకథలు

సంపుటాలుగా ప్రకటిస్తున్నాము. ఒక్కొక్క సంపుటం సుమారు ౧౭౦ పేజీ లుంటుంది. చక్కని చిన్న సైజు. పెద్దఅక్షరాలు. దళసరికాగితాలు. సగం కాలికో బైండు. వెల మాత్రం ఎనిమిది అణాలు.

అయితే : ఒక్కొక్క సంపుటమే విడివిడిగా తెప్పించుకుంటే ఎనిమిది అణాల వెలకు ఎనిమిది అణాల ఖర్చులు అవుతాయి. చందాదారులుగా చేరి, ముందు, మాకు, రెండు రూపాయలు పంపే వారికి, పోస్టుఖర్చులు మేమే పెట్టుకుని, డిసెంబరు ఆఖరుకు నాలుగు సంపుటాలు పంపుతాము.

## ఈ సంపుటాలలో ఉండే ప్రధాన కథలు

మొదటి సంపుటంలో :—

౧ గూడుమారిన కొత్తరికం
౨ యావజ్జీవం హోష్యామి
3 ఇల్లుపట్టిన వెధవాడబడుచు, మరి కొన్నినీ.

రెండో సంపుటంలో :—

౧ కచ్చితమైన జవాబు
౨ షట్కర్మయుక్తా
3 తులసిమొక్కలు, మరి కొన్నినీ.

మూడో సంపుటంలో :—

౧ కన్యాకాలే యత్నా ద్వరితా
౨ మార్గదర్శి
3 అన్నంతపనీ జరిగింది, మరికొన్నినీ.

నాలుగో సంపుటంలో :—

౧ వెల్లిసకొద్దీ రెట్టింపు వడ్లగింజలు
౨ అసి దళతి వజ్రస్య హృదయం
3 వోర్మి పట్టుదల తప్ప యేమీ లేదు. మరి కొన్నినీ.

సాధారణంగా యీజాబితా మారదు. ఆలస్యం చెయ్యకండి.

## మీరు చెయ్యవలసింది రెండు రూపాయల మనియార్డరు మాత్రమే

మానేజరు, కళాభివర్ధనీ పరిషత్తు ఇన్నిస్‌పేట—రాజమండ్రి

# [illegible]కుసుమాకరము

[illegible] మధుమేహము, మూత్రకృచ్ఛ్రము, రాజయక్ష్మ, శుక్రక్షయము, శుక్రనష్టము, [illegible], చిరకాలపు [illegible] వ్యాధులు జీర్ణించుటచే [illegible] కలమూత్ర [illegible] వ్యాధులను [illegible] దానవము. తులము రు 20–0–0

# సిద్ధమకరధ్వజము

ఇందు [illegible]. పూర్వ [illegible]ము.

[illegible] రక్తక్షీణము, [illegible]ము, నపుంసకత్వము, [illegible] శ్వాసకాసలు, [illegible] లహీనత [illegible] రోగములు, [illegible] వ్యాధులు.

తులము రు 21–0–0  60 మాత్రలు రు 10–0–0

# ఏకోత్తరవృద్ధి మహాలక్ష్మీ విలాసరసము

# చ్యవనప్రాశము

క్షయరోగులకు అమృతోపమానమైనది. వృద్ధులు చిరకాలము [illegible]చే [illegible] ల్యవస్థగా నుండువారలకు [illegible] ఆరోగ్యమును కలిగించును. క్షయ శ్వాసకాసలు [illegible] రక్తము పడుట, రక్తహీనత, శరీరకృశత్వము, [illegible] దౌర్బల్యము [illegible] కాలమునుండి బాధించు మొండివ్యాధులు [illegible] శుక్రమును వృద్ధిచేయును

[illegible] సేవించవలెను.

నెలకు రు 13–12–0.

# స్వర్ణక్రవ్యాదరసము

చిరకాలాజీర్ణములకు మంచిది. [illegible] శూల గుల్మము, యకృత్ ప్లీహ వృద్ధులు మొదలగునవి [illegible] చును. [illegible] తులం రు 4–0–0.

చిరునామా:— వేంకటేశ్వర ఆయుర్వేద [illegible], హెడ్డాఫీసు — చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా

బ్రాంచీలు :—1. కాకినాడ, 2. రాజమండ్రి, 3. పెద్దాపురం, 4. అనకాపల్లి, 5. విశాఖపట్టణం, 6. ఏలూరు, 7. అమలాపురం, 8. తుని, 9. రామచంద్రపురం.

ఏలూరు బ్రాంచిలో చికిత్సకులు గొప్పగొప్ప జమీందార్లచే సర్టిఫికెట్లు పొందిన

వైద్యవిద్వాన్ కూచిభొట్ల వెంకటేశ్వర్లుగారు.

# అభ్రకభస్మము

శ్వాసకాసలు, క్షయ, గుండెదడ, శుక్రదోషము లను [illegible]లించును. తులం 4 0 0

ఖడ్గలోహభస్మము

శోఫ, పాండు, కామిల, శూల [illegible] పోగొట్టును. మంచి రక్తము కలిగించును. తులం 4 0 0

[illegible] మహాలక్ష్మీవిలాసరసము

[illegible] రసాయనము శుక్రమేహము, [illegible], [illegible], [illegible], [illegible] తగ్గించును. రు 8 0 0

[illegible]

శోఫ, శ్వాస, కాస, క్షయ, పాండు, కామిల [illegible]. రు 4 0 0

త్రైలోక్య చింతామణి

[illegible] రు 20 0 0

[illegible]

[illegible] రు 5 0 0

పూర్ణచంద్రోదయము

మేహవ్యాధులు, నరముల నిస్సత్తువ, శుక్రమేహము పోగొట్టి పుంస్త్వము నిలుపును. రు 10 0 0

సిద్ధమకరధ్వజము

[illegible] మేహమును పోగొట్టి శుక్రమును వృద్ధిచేసి ఆయువును పెంపొందించు రసాయనౌషధము రు 40 0 0

మహారాజమృగాంకరసము

క్షయ, శ్వాసకాసలు, అగ్నిమాంద్యము నుపోగొట్టును. 6 0 0

[illegible]చంద్రోదయము

శుక్రనష్టము, [illegible] వ్యాధులు, లహీనత జీర్ణజ్వరములకు రు 4 0 0

మహాలక్ష్మీవిలాసరసము

క్షయ, పాండు, కామిల, హృద్రోగము, ప్రదరరోగములు, శుక్రదోషములకు. రు 10 0 0


వ్యాధిహరణరసాయనము

ఉపదంశ ([illegible]వ్యాధి) మూత్రవాహ్యలు నవాయి. 4 0 0

వైద్యవిద్వాన్, చిట్టె నారాయణమూర్తిగారు,

శ్రీకృష్ణాయుర్వేదాశ్రమం

తణుకు పశ్చిమగోదావరిజిల్లా




సంపుటము ౭ రాజమహేంద్రవరము ౧౫ మేయి ౧౯౩౬ ౫ వ సంచిక

# నిగళబంధనం

సుబ్రహ్మణ్యశాస్త్రి—సంపాదకుడు

ఏప్రిల్ సంచిక తరవాయి

పన్నెండో రంగం

(తిమ్మరుసయ్యంగారి భవనం. ఒక గదిలో అచ్యుత రాయుడు కుర్చీమీద కూచుని ఉంటాడు. తిమ్మరుసు ఎదట నుంచుని ఉంటాడు)

అచ్యుతరాయుడు—అనేకవిధాల ప్రార్థించాను. తమ దగ్గిరికి వెళ్లి మనడం తప్ప, దొడ్డమ్మగారు, మరో మాట సెల విప్పించలేదు.

తిమ్మరుసు—(ఆలోచిస్తూ, తలఊపి) వెళ్లి ?

అచ్యుతరాయుడు—ఇది కూడా పదిమాట్లు అడిగాను. జవాబు లేదు.

తిమ్మరుసు—నా కేమీ బోధ కావడం లేదు.

అచ్యుతరాయుడు—వారు తమ కేమీ సెల విప్పించ లేదూ ?

తిమ్మరుసు—ఇవాళ, నేటినిముషంలోనూ తమ ప్రస్తావన రాలేదు.

అచ్యుతరాయుడు—కభు నేనా రాలేదూ ?

తిమ్మరుసు—భోజనం కావడం తరవాయిగా దర్శనానికి రావలసిం దని మాత్రమే వచ్చింది.

అచ్యుతరాయుడు—ఆశ్చర్యకరంగా ఉన్నది.

తిమ్మరుసు—సర్వమూ తమకు తెలిసి ఉండాలి.

అచ్యుతరాయుడు—తెలుసు. నేనా తెలపదు.

తిమ్మరుసు—తమ ఊహా—(అర్థోక్తి)

అచ్యుతరాయుడు—కరిసి ప్రభుస, నాకి, ఆజ్ఞవినడంతోటే నామనస్సు ఎలాగో అయిపోయింది. మరి ఊహించలేక పోయాను.

తిమ్మరుసు—వింతగా ఉన్నది.

అచ్యుతరాయుడు—తమకు దుర్భేద్యమైన విషయం ఉంటుం దని నేను నమ్మను. సెల విప్పించాలి.

తిమ్మరుసు—లేదు ప్రభూ, లేదు. ఓబమ్మాదేవిగారి యెదట మసలడం అంటే కత్తులమీద సాముగా ఉన్నది. ఏరోజు కారోజే నాతల ప్రాణం తోకకు వస్తూ ఉన్నది. ఎప్పు డెలాంటి అపాండం మీద పడిపోతుందో అని కుతకుతలాడిపోతున్నాను.

అచ్యుతరాయుడు—తమకే అలా అయితే యిక మాపని యెలా ఉండనూ?

తిమ్మరుసు—తమ కేమి ప్రభూ ? సరసరాయలవారి కొమాళ్లు, తమర్ని, ఎవ రేమి చెయ్యగలరూ ?

అచ్యుతరాయుడు—దీని కే మంటారూ తమరూ ?

తిమ్మరుసు—ఓబమ్మాదేవిగారు, తమర్ని నాదగ్గిరికి వెళ్లమనడం—నావిషయంలో నే వారి హృదయంలో

యేదో అలుముకుంటూ ఉన్నదని అనుమానంగా ఉన్నది. ఏమీ పాలుపోవడం లేదు.

అచ్యుతరాయడు—నా కేమి సెలవు?

తిమ్మరుసు—మళ్లీ వారి దగ్గిరికే దయచెయ్యండి.

అచ్యుతరాయడు—దయచేసి?

తిమ్మరుసు—నాదగ్గిరికి వచ్చినట్లు సెలవివ్వండి.

అచ్యుతరాయడు—శేమదృష్టి మరో చోట ఉన్నట్టున్నది.

తిమ్మరుసు—నిజమే. తాము సరిగా ఊహించారు. స్థితిగతు లేమీ బాగాలేవు. అన్ని వేపులనుంచీ దారుణాలైన దుర్వార్తలు వస్తున్నాయి. ఎప్పటి కేమిటో—అంతా అంధకారంగా మాత్రమే కాదు, భయంకరంగా కూడా ఉన్నది.

అచ్యుతరాయడు—దుర్వార్త లంటే?

తిమ్మరుసు—విరూపాక్షరాయలవారూ, త్రిలోచనరాయలవారూ కనపడ్డం లేదు. ఓబమ్మాదేవిగారికి చాలా ఆందోళనగా ఉన్నది.

అచ్యుతరాయడు—నిజమే. విరూపాక్షరాయలవారికోసం నేనూ అటమటించి పోతున్నాను.

తిమ్మరుసు—తమ రేమో యిలా సెలవిస్తున్నారు. (జేబులోనుంచి ఒక జాబుతీసి) ఇది చిత్తగించండి. (ఇస్తాడు)

అచ్యుతరాయడు—(పుచ్చుకుని, చదువుకుని) శ్రీహరీ.........ఎంత ఘోర మైన కల్పనా? ఇదివరలో వారూ, నేనూ తరుచు కలుసుకుంటూ ఉండడం వాస్తవమే. వారి ద్వారా నే నెంతో ఆశించి ఉన్నాను.

తిమ్మరుసు—వేగు అలా ఉన్నది.

అచ్యుతరాయడు—వారు కనపడకుండా ఉండడం వల్లనే నాకు ఉత్సాహభంగం అయినది. ఈజాబు చూశాటప్పటికి నా నవనాడులూ కుంగిపోయాయి. ఇలాంటి స్థితిలో నేనే వారిని చంపించా నంటే—(అర్థోక్తి)

తిమ్మరుసు—ఈజాబు, ఇంకా, ఓబమ్మా దేవిగారికి అందలేదు.

అచ్యుతరాయడు—అంటే, వారు, నన్ను, ఇక్కడికి పంపించిన కారణం మరొకటి అన్నమాట.

తిమ్మరుసు—అలాగే అనుకోవాలి.

అచ్యుతరాయడు—అదెంత దారుణమో!

తిమ్మరుసు— త్రిలోచనరాయలవారిని గురించిన్నీ యిలాంటి—(అర్థోక్తి)

అచ్యుతరాయడు—ఏమిటీ?

తిమ్మరుసు—వారిని గురించి, వారి దేవేరిగారు, ఓబమ్మాదేవిగారికి చాలా కఠినంగా కభురుచేశారు.

అచ్యుతరాయడు—వారున్నూ హత్యచెయ్యబడ్డారంటారా తమరు?

తిమ్మరుసు—సందేహ మేమీ? ఒక్క వేటుతో వారు ఖండఖండా లయిపోయారు. హంతకుడు, వారి కళేబరాన్ని తుంగభద్రలో మొసళ్లకు వేసి, తలకాయ ఈటెకు గుచ్చి—(అర్థోక్తి)

అచ్యుతరాయడు—హంతకుడు పట్టుపడ్డాడా?

తిమ్మరుసు—వా డిప్పుడు కైదులోనే ఉన్నాడు.

అచ్యుతరాయడు—వాడెవడో నేను వినవచ్చునా?

తిమ్మరుసు—తమకు తెలవకుండా ఉన్నదా?

అచ్యుతరాయడు—అంటే?

తిమ్మరుసు—వాడికి తమ అనుచరులతో దోస్తీట.

అచ్యుతరాయడు—ఇదంతా కల్పన. అంతా శుద్ధ అసత్యకల్పన. దారుణ మైన కుట్ర. పెద్దదొడ్డమ్మగారు నామీద కూడా—(అర్థోక్తి)

తిమ్మరుసు—ప్రభూ! నేను తమ తండ్రిగారి దయవల్ల ఒక యింటివాణ్ణాయినాను. నేటివరకూ నలుగురిలోనూ తలయెత్తుకు తిరుగుతున్నాను. కాని యిప్పుడు తమ కుటుంబంలో కల్లోలాలు పుట్టకుండా చూడలేకపోయాను. పుట్టినవాటిని సద్దుపాటు చెయ్యడానికూడా నాకు తాహతు లేకుండా ఉన్నది. ఎగతీస్తే గోహత్యా, దిగతీస్తే బ్రహ్మహత్యా అన్నట్టుంది యిప్పుడు నాబతుకు.

అచ్యుతరాయడు—నాసంగతిన్నీ అలాగే తయారైనది. పెద్దదొడ్డమ్మగారు మావంశానికి బ్రహ్మరక్షస్సులాగ తయారైనారు.

తిమ్మరుసు—తమరు అలా సెలవిస్తే చిక్కులున్నవి.

అచ్యుతరాయడు—కనపడుతూనే ఉన్నది. మృత్యుచ్ఛాయ నామీద కూడా పాకుతూ ఉన్నట్టు స్పష్టంగానే తోస్తూ ఉన్నది. స్థితిగతు లిలా విషమించాక యిక తమ దగ్గిర దాపరికం యెందుకూ? నిజం మనవి చేసుకుంటున్నాను. అన్నగారి తరవాత చెట్టంతవాణ్ణి నేనుండగా పాలబుగ్గలవాడికి పట్టాభిషేకం—ఇందులో చీమ తలకాయ అంతేనా సబబున్నదా?

తిమ్మరుసు—విరూపాక్షరాయలవారితో తరుచు కలుసుకుంటూ ఉండినట్టు సెల విచ్చారే! ఈసంగతి వారితో—(అర్థోక్తి)

అచ్యుతరాయడు—లేదు. ఎప్పుడూ చెప్పలేదు. కాని వారి ముఖతః పెద్ద దొడ్డమ్మగారి ఉద్దేశాలు తెలుసుకోడానికి మాత్రం ప్రయత్నించాను.

తిమ్మరుసు—విరూపాక్షరాయలవారు ఓబమ్మాదేవిగారి ఆత్మీయులు మాత్రమే కాక, కుడిభుజం అనికూడా తమరు గమనించి ఉండవలసింది.

అచ్యుతరాయడు—గమనించాను. కనకనే వారు నాకు కావలసిన సంగతులు చెబుతా రని ఆశించాను.

తిమ్మరుసు—కనకనే చెప్ప రని అనుకొని ఉండవలసింది. చెప్పకపోవడం మాత్ర మేనా? తమ ఊహలు ఓబమ్మాదేవిగారి కందాయి.

అచ్యుతరాయడు—నాఊహలు వారి కేమీ తెలవనివ్వలేదే?

తిమ్మరుసు—రాజ్యాశ లేనివారు అలాంటి ప్రశ్నలు వేస్తారా?

అచ్యుతరాయడు—(చాలా విచారపడుతూ) పొరపాటే చేశాను. విషమించేట ట్టున్నది.

తిమ్మరుసు—ఇంకా యెప్పుడోనా?

అచ్యుతరాయడు—ఇప్పుడే పీకలమీదకి వచ్చిఉన్నది. నిజమే. తమరు నన్ను కనిపెట్టాలి. (లేచినుంచుని కోరతాడు)

తిమ్మరుసు—దయచెయ్యండి. ఎందుకు లేస్తారూ? నేను నరసరాయలవారిని మరిచిపోలేదు. వారి కొమాళ్లను కూడా మరిచిపోలేదు. కాని చేతులారా తమకి తామే అపకారం చేసుకున్నారు. ఎప్పు డయితే విరూపాక్షరాయలవారు కనపడకుండా పోయారో—(అర్థోక్తి)

అచ్యుతరాయడు—ఈజాబు పెద్ద దొడ్డమ్మగారికి చేరలే దన్నారు తమరు?

తిమ్మరుసు—జాబు నాదగ్గిరికే వచ్చింది. నాదగ్గిరే ఉన్నది. అయితే: వారికి వార్త తెలవడాని కేమీ?

అచ్యుతరాయడు—నాకు మతి పోతూ ఉన్నది.

తిమ్మరుసు—మంత్రి అంటే తమ వంటి రాజపుత్రుల దృష్టిలో నాలుగు డబ్బులకోసం కక్కూర్తిపడే జీతగాడు. మంత్రి అంటే లెక్కలు రాసే గుమాస్తా. మంత్రివల్ల ఏమీ కాదు.

అచ్యుతరాయడు—నేనెప్పుడూ తమ విషయంలో అలా భావించలేదు.

తిమ్మరుసు—ప్రభూ! తమరు నిజం దాస్తున్నారు.

అచ్యుతరాయడు—లేదు లేదు. తమరు నమ్మాలి.

తిమ్మరుసు—నమ్మను. మంత్రికంటే తమకు విరూపాక్షరాయలవారు ఆలోచన చెప్పతగ్గవారు. కదూ?

అచ్యుతరాయడు—(సిగ్గుపడి) పొరపాటు చేశాను. (దోసిలి ఒగ్గి) క్షమించకోరుతున్నాను.

తిమ్మరుసు—వద్దు వద్దు. తమర్ని నేను క్షమించడమా? ప్రభువుది పొరపా టయినా మంత్రే బాధ్యుడు. మంత్రిది తప్పయినా మంత్రిదే పూచీ. తమ రేమీ కంగారుపడనక్కరలేదు. ఇంతవరకూ జరిగిన వాటివల్ల తమ కేవిధ మైన కష్టమూ కలగనివ్వను. తమరు నిశ్చింతగా ఉండవచ్చు.

అచ్యుతరాయడు—కృతజ్ఞుణ్ణి. అయితే; చాలా కష్టాలు జరుగుతున్న వన్నమాట.

తిమ్మరుసు—అందు కేమీ సందేహం లేదు. రక్తపాతం జరక్కుండా యీరాత్రి గడచేటట్టు లేదు.

అచ్యుతరాయడు—నా కేమి సెలవు?

తిమ్మరుసు—తమకు నేనా సెల వివ్వడం?...... అయితే: తెల్లవారితే తిమ్మరాయలవారికి పట్టాభిషేకం. కాని అది జరుగుతుందా జరగదా? ఇది సందేహంలో

పడ్డది. ఓబమ్మాదేవిగారు మహిషాసురమర్దని అయి ఉన్నారు.

అచ్యుతరాయడు—నాజాగ్రత్తలో నేనుండవలసి ఉంటుందా ?

తిమ్మరుసు—అది ఉభయతారకమైన మార్గం. సందేహం లేదు; కాని తమ రొక్క సంగతి గమనించ కోరుతున్నాను. జాముర్రాత్రి అయిన తరవాత బయటికి ఎవరు వచ్చినా సురక్షితంగా యిల్లు చేరుకోలేరు. అవసరమయితే నన్నూ, నగరాధ్యక్షుణ్ణీ కూడా నిలిపివెయ్యడానికి తగినంత కఠినంగా సైనికులకు ఆజ్ఞ అయినది.

అచ్యుతరాయడు—నాకు మినహాయింపు దయ చేయించకూడదూ ?

తిమ్మరుసు—ప్రభూ! నేను తమ మేలు కోరుతున్నాను. నామీద నమ్మకం ఉంచండి.

అచ్యుతరాయడు—నాకు సెల విప్పించండి (లేస్తాడు)

తిమ్మరుసు—చిత్తం.

(ఇద్దరూ నడుస్తారు. తిమ్మరుసు గుమ్మందగ్గిర ఆగిపోతాడు. అచ్యుతరాయడు వెళ్లిపోతాడు)

తిమ్మరుసు—(గుమ్మంకేసి చూసి) తమ్ముడూ!

తెరలో

వస్తున్నాను.

తిమ్మరుసు—అప్పన్న కూడా రావాలి.

తెరలో

తీసుకువస్తాను.

తిమ్మరుసు—సర్వానికీ తెగించి యీ చక్రం తిప్పడంలో ఏమిటి ఫలం ?............కాని ప్రత్యర్థులకు బుద్ధి చాలదు. కథ అంతా వదులువదులుగా ఉన్నది.

(అప్పుడు గోవిందరాజూ, అప్పన్నా వస్తారు)

తిమ్మరుసు—వచ్చారా ?......అప్పన్నా ! దండంతో తమ్ముడి స్వాధీనం చెయ్యి.

అప్పన్న—అలాగే. (గోవిందరాజు కేసి చూస్తాడు)

గోవిందరాజు—(తల వంచి అప్పన్న చూపు లందుకుంటాడు)

తిమ్మరుసు—తమ్ముడూ!

గోవిందరాజు—ఏందు కన్నయ్యా ?

తిమ్మరుసు—నగరం అంతటా గజాని కొక్క సైనికుడు చొప్పున కాపలా వెయ్యి. రాజవీథులలో ఉన్న గుర్రపుఫౌజుకి గజయూథాన్ని జత చెయ్యి.

గోవిందరాజు—అలాగే.

తిమ్మరుసు—మీ కిద్దరికీ యీరాత్రి నిద్ర నిషేధం.

గోవిందరాజు
అప్పన్న } అలాగే.

తిమ్మరుసు—జాము రాత్రి అయి భళ్లున తెల్లవారే దాకా సేనకు సంబంధించినవారు తప్ప మరెవ్వరూ వీథిలో అడుగుపెట్టరాదు.

గోవిందరాజు—వదినా, బావా—(అర్థోక్తి)

తిమ్మరుసు—వారు, అక్కడ, ఒకరు మంత్రీ, ఒకరు సేనాధిపతీనీ. అంచేత వారు మనకు సమఉజ్జీలు. వారిని ఆజ్ఞాపించడానికి మన కేమి తాహతు ఉన్నదీ ?

గోవిందరాజు—(అప్పన్న కేసి చూస్తాడు)

అప్పన్న—(గోవిందరాజు కేసి చూస్తాడు)

తిమ్మరుసు—మరి వెళ్లండి.

(గోవిందరాజూ, అప్పన్నా వెళ్లిపోతారు)

తిమ్మరుసు—ఓబమ్మగారు కనిపెట్టుకుని ఉంటారు. (అంటూ వెళ్లిపోతాడు)

---

## పదమూడో రంగం

(నాగమ్మనగరు. నాగమ్మా, లక్ష్మమ్మా కూచుని ఉంటారు. ఎదట యోధవేషంతో నిలిచి విఠ్యన్న)

విఠ్యన్న—జగ్గారాయలవారూ, మహాదేవరాయలవారూ, బేతాళరెడ్డిగారూ, కోదండపాణినాయనింగారూ వీరభద్రారెడ్డిగారూ ఏలినవారి కోసం ప్రాణాలు కూడా విడిచిపెడతా మని భూమి ముట్టుకు శపథం చేసి తమ తమ ఫౌజులతో ఆస్థానానికి వేంచేసినారు. ఇవాళ కోట అంతటా వారే కాపలా.

నాగమ్మ—అయితే, మన కేమీ అడ్డు లేదన్న మాట.

వియ్యన్న—చిత్తం. వారి జలగాలలో ప్రతీసైనికు డికీ తమ ప్రసాదం తులసిదళాలు అందినవి. అవి ఆసైని కుల శిరస్త్రాణాలకు వింత అందం చేకూర్చాయి.

నాగమ్మ—తలమీదే ఉంచుకున్నారా నాకూనలు? (లక్ష్మమ్మకేసి చూసి) చిత్తగించారా?

లక్ష్మమ్మ—నేను మనవిచేసుకోలేదూ? హృదయం ఉన్న ప్రతీమనిషీ తమ పక్షం. దుర్బలహృదయులు తట స్థంగా ఉంటారు. రాతిగుండెగాళ్లే తమ ప్రత్యర్థులు.

వియ్యన్న—అక్కయ్యగారు సరిగా సెల విచ్చారు. సూరప్పనాయనింగారూ, చంద్రప్పనాయనింగారూ, వీరా రెడ్డిగారూ, రామారాయణింగారూ తటస్థులు. సింహా సనం యెక్కిన ప్రభువును సేవించడమే వారి పని. శరభ య్యనాయనింగారూ, వేమారెడ్డిగారూ, రుద్రప్పనాయ నింగారూ, శంకరప్పనాయనింగారూ, గౌరీపతిరాయల వారూ మొదట తటస్థులు. కలపటం తప్పకపోతే—చివ రికి మొగ్గు ఎటుంటే, వారు, అటు.

లక్ష్మమ్మ—ఇందులో ఉన్న విశేషం చిత్తగించా రా? అసలు, అక్కడి మహామంత్రే ఇదంతా నా కెందు కంటూ తప్పించుకు తిరుగుతూ ఉన్నట్టుంది. లేకపోతే యీతటస్థులంతా ఓబమ్మగారి పక్షంగా ఉండవలసిన వారే కారూ?

నాగమ్మ—అవునమ్మా, అవును. నా కొడుకుమీద మాత్రమే వారికి దయలేకపోయింది.

వియ్యన్న—ఓబమ్మగారి పక్షంగా ఒక్క సాంబశివ రాయలవారు మాత్రమే బాహాటంగా కనపడుతున్నా రు. వీరప్పనాయనింగారు, వారికి, మద్దత్తు. ప్రతాపరా యలవారొక్కరే అచ్యుతరాయలవారి పట్టు. అచ్యుత రాయలవారిది పైచెయ్యి అయే సూచనలు కనపడితే హరిహరనాయనింగారూ, చొక్కప్పనాయనింగారూ, నా రాయణరెడ్డిగారూ, తిమ్మారెడ్డిగారూ, బుద్ధారెడ్డిగారూ కోనారెడ్డిగారూ, పెంచులురెడ్డిగారూ, గోవిందరాయుల వారూ వారి పక్షం అవుతారు. లేకపోతే, వారంతా, చివరి కెవరు ప్రభు వయితే వారిని కొలుస్తారు.

లక్ష్మమ్మ—తమరు బాగా చిత్తగించాలి. అచ్యుత రాయలవారిది పైచెయ్యి అయితేనే. లేకపోతే, వారు, ఓబమ్మగారి పక్షంమాత్రం కాను.

వియ్యన్న—పైగా, సాంబశివరాయలవారికి అచ్యు తరాయలవారిమీద చాలా స్పర్థ ఉన్నది. వారు, వారిని నొక్కెయ్యడానికి సర్వవిధాలా ప్రయత్నిస్తున్నారు.

నాగమ్మ—ఇది చాలా బాగున్నది.

వియ్యన్న—చిన్నబావగారూ, అప్పన్నగారూ సిం హాసనం రెండు పక్కలా అంగరక్షకులై నుంచుని ఉం టారు.

నాగమ్మ—(లక్ష్మమ్మకేసి తిరిగి) అప్పన్నగారి మాట సెల విప్పించండి. వారు మనపక్షమేనా?

లక్ష్మమ్మ—ఇంకా సందేహమా అమ్మా?

నాగమ్మ—అదంతా అమ్మాయి పలుకుబడి.

లక్ష్మమ్మ—(చిరునవ్వు నవ్వి ఊరుకుంటుంది)

నాగమ్మ—గోవిందరాజయ్యంగారు తిమ్మరుసయ్యం గారికంటే లోతుగుండె కలవారు. కాదూ వియ్యన్న పంతులుగారూ?

వియ్యన్న—చిత్తం, చిత్తం. ఇదంతా యిలా వుం డనిద్దాము. అసలు సంగతి అలాగే ఉండిపోయింది.

నాగమ్మ—అదేమిటి నాయనా?

వియ్యన్న—కొండారెడ్డిగారూ, కుమారశ్యామరా యలవారూ అయిపులేరు.

నాగమ్మ—అయ్యో! విజయనగరంలో కల్లా వారే మొనగాళ్లు. వారి ఆసరా చూచుకునే నేను ధైర్యంగా ఉన్నాను. అంటే, తమరు సామాన్యులని కాదుసుమం డీ పంతులుగారూ!

వియ్యన్న—నిజం మనవి చేస్తాను. వారి యెదట నేను చాలా బిగాడు. ఇందులో యేమీ సందేహం లేదు. అయితే వారి జలగాలు గుర్రాలు ఎక్కడం తరవాయిగా సిద్ధంగా ఉన్నవి.

నాగమ్మ—మళ్లీ అదేమిటి?

వియ్యన్న—అరుణోదయం అయినది. అంతే, ఆసే నాధిపతులు మరి కనపడలేదు.

నాగమ్మ—ఏమయినట్టూ?

వియ్యన్న—ఇళ్ళల్లోనూ తెలవదు. రౌతులకూ తెలవదు. ఎవరికీ తెలవదు; కాని యెవరికీ ఆందోళన లేదు. అంతా నిశ్చలంగా ఉన్నారు.

నాగమ్మ—ఇక మన కేమి దారీ?

వియ్యన్న—మన కేమి భయమూ?

లక్ష్మమ్మ—తమ కేమీ వెనకతీత వద్దు. ఆమహా మంత్రి కూడా చివరికి మన పక్షమే అవుతారు. నాకు, బాగా నమ్మకం ఉన్నది.

నాగమ్మ—సరే మరీ. ఏమయినా వెనకటికంటె ఎక్కువ అవుతుందా?

(అప్పుడు నీలమ్మ ఆతరభసంగా వస్తుంది)

నీలమ్మ—అత్తయ్యా! తిమ్మరుసయ్యంగారు బాబయ్యగారికి కభురు చేశారు. నుంచున్న పాళంగా రమ్మని పంచకళ్యాణిని పంపించారు.

నాగమ్మ—ఇదేమిటి లక్ష్మమ్మగారూ? మీ కేమే నా అవగాహన అవుతోందా పంతులుగారూ?

లక్ష్మమ్మ—ఏమేనా చెప్పి పంపించారా?

నీలమ్మ—బాబయ్యగారు వారి కూడాకూడా ఉంటారుట.

లక్ష్మమ్మ—సెబాస్! మహారాణీ! నే నిందాకా మనవిచెయ్యలేదూ? వారు పూర్తిగా మన పక్షం.

నాగమ్మ—ఏమీ బోధపడడం లేదు. అదేమిటో, యిదేమిటో?

(అప్పుడొక దాసి వస్తుంది)

దాసి—అమ్మా! ఓబమ్మాదేవిగారి దాసి వచ్చి దర్శనం కోరుతున్నది.

నాగమ్మ—(లక్ష్మమ్మ కేసి చూస్తుంది)

లక్ష్మమ్మ—రమ్మను. నువ్విలా రా తమ్ముడూ! (వియ్యన్నతో పక్కగదిలోకి వెడుతుంది)

దాసి—చిత్తం అమ్మా! (వెళ్ళి ఓబమ్మ దాసితో వస్తుంది)

ఓబమ్మదాసి—అమ్మగారికి దండాలు. (ఫలాల తోటీ, మంగళద్రవ్యాలతోటీ నిండిఉన్న పళ్ళెం నాగమ్మ కాళ్లదగ్గిర ఉంచి) బుల్లిబాబుగారికి పట్టాభిషేకం. అంతా దయచేస్తున్నారు. ఓబమ్మాదేవిగారు, తమరున్నూ వేంచేయవలసిం దని విన్నవించుకుంటున్నారు.

నాగమ్మ—చాలా సంతోషం. ఇదే వచ్చామని మనవి చెయ్యి.

ఓబమ్మదాసి—చిత్తం అమ్మా! దండాలు.

(దాసీలు ఇద్దరూ వెళ్లిపోతారు. లక్ష్మమ్మా, వియ్యన్నా వస్తారు)

లక్ష్మమ్మ—బుల్లిబాబుకి పట్టాభిషేకమా? ఏబుల్లి బాబుకీ?

నాగమ్మ—అదేమిటి, అలా సెల విస్తున్నారు లక్ష్మమ్మగారూ?

లక్ష్మమ్మ—ఏమీ చెప్పలేను. కృష్ణరాయబాబు కళ్లకి కట్టినట్టు కనపడుతున్నారు. మరి లేవండి.

నాగమ్మ—ఇంకెక్కడి బాబు! (నీలమ్మ కేసి చూసి) లే తల్లీ!

నీలమ్మ—నేను రానండి అత్తయ్యా!

నాగమ్మ—ఏమి నాకూనా?

నీలమ్మ—నీలమ్మ అక్కడికి రాదు. కుమారభూపతి రాయడే వస్తాడు.

నాగమ్మ—తమ్ముడి వేషంతో వస్తా నంటావా?

నీలమ్మ—(చిరునవ్వు నవ్వి ఊరుకుంటుంది)

నాగమ్మ—మాదగ్గిర ఉండవూ తల్లీ?

నీలమ్మ—ఆశనిగాణ్ణి సింహాసనంమీద పాడిచెయ్య వద్దూ?

లక్ష్మమ్మ—బాగుంది. వెళ్లనివ్వండి.

నాగమ్మ—వెళ్లు తల్లీ!

నీలమ్మ—సంతోషం. (నాగమ్మకాళ్ళూ, లక్ష్మమ్మ కాళ్ళూ కళ్ల కద్దుకుని, వియ్యన్న యెదట శిరస్సు వంచి వెళ్లిపోతుంది.

(అప్పుడు మళ్లీ దాసి వస్తుంది)

దాసి—తమ కోసం పిలుపు వెళ్లిందిట. తిరుమలమ్మ గారు కభురుచేశారు అమ్మా!

లక్ష్మమ్మ—అమ్మాయిని నువ్వు అక్కడికి తీసుకురా. పాలకీలు వచ్చాయా?

దాసి—వచ్చాయిట అమ్మా.

లక్ష్మమ్మ—వెళ్లు.

నాగమ్మ—మనం బయలుదేరదామా లక్ష్మమ్మగారూ?

లక్ష్మమ్మ—చిత్తం. తమ్ముడూ!

వియ్యన్న—నేను ముందు నడుస్తాను. సెలవు.

---

పద్నాలుగో రంగం

(సభామండపంలో ఒక మూల. అక్కడ తిమ్మరుసు ఒక్కడే నుంచుని ఉంటాడు. అప్పుడు పాపారాయుడూ, పురుష వేషంతో నీలమ్మా అక్కడికి వస్తారు)

పాపారాయుడు—(తిమ్మరుసు యెదట నిలిచి, శిరస్సు వంచుకుని) సమస్కారాలు. (నీలమ్మను ముందుకు తీస్తూ) మహామంత్రులవారికి నమస్కారాలు చెప్పకో బాబూ!

నీలమ్మ—(శిరస్సు వంచుకుని, చేతులు జోడించుకుని) నమస్కారాలు.

తిమ్మరుసు—శ్రీకృష్ణార్పణం. తమ అబ్బాయా?

పాపారాయుడు—చిత్తం, రెండో చిరంజీవి. ఇతనూ అమ్మాయీ కవలపిల్లలు.

తిమ్మరుసు—అవునవును. ఎరుగుదును. కాని వీరి దర్శనం నేనెప్పుడూ చేసుకోలేదు.

పాపారాయుడు—ఇతని కంత తాహతు లెక్కడిది పంతులవారూ?

తిమ్మరుసు—ఎంత మాట? సింహప్పిల్ల కాదూ? కాక: ప్రభువులకే కాదు, రాజబంధువులకున్నూ మేము విధేయభృత్యులం. మరి ప్రకృతం. బుల్లిబాబుగారు, మనకిప్పుడు, యథాశాస్త్రంగా ప్రభువు కాబోతున్నారు. ఈసమయంలో తమ రిక్కడ సావధానులై ఉండాలి.

పాపారాయుడు—మహాప్రసాదం. ఇది మాకూ గొప్ప మన్నన.

తిమ్మరుసు—తమరు, తమ్ముడు గోవిందరాజుదగ్గిర ఉండండి. నేను మళ్ళీ మనవిచేసుకునే దాకా తమ రక్కడే వేంచేసి ఉండాలి.

పాపారాయుడు—తమ ఆజ్ఞకి చాలా కృతజ్ఞుణ్ణి. పరవశుణ్ణి కూడా అవుతున్నాను.

తిమ్మరుసు—ఇది ఆజ్ఞ కాదు. విన్నపం. (నీలమ్మ కేసి తిరిగి) ఏమి బాబూ! కటారి మాత్రమే ధరించారేమీ? నాయనగారు తమ కింకా ఖడ్గం చేయించలేదూ?

నీలమ్మ—(చిరునవ్వు నవ్వి మొగం వంచుకుంటుంది)

పాపారాయుడు—ఇంకా చిన్నపిల్లవాడు కాదండీ? అకటారి అయినా వేషానికి గాని మరెందుకూ?

తిమ్మరుసు—చిన్నవాడా?...హు! హు! సిసింద్రీ! ఆచూపులు చాలవా గుండెలు చీల్చివెయ్యడానికీ? అయితే: అదేలోదుసు పుట్టడంవల్ల కాబోలు మొగమీూద స్త్రీపాలకున లున్నవి.

నీలమ్మ—(సిగ్గుస తల వంచుకుంటుంది)

పాపారాయుడు—(నాలుక కరుచుకుని, మళ్ళీ అంతలో నిలువు తెచ్చుకుని) తను యెదట మహామహా యోధులు కూడా ఆడపోలకువలు కలవాళ్లే అయిపోతారు.

తిమ్మరుసు—నేను బ్రాహ్మణ్ణి. తమ రిది గుర్తించి మరీ సెల విప్పించాలి.

పాపారాయుడు—"ఇదం బ్రాహ్మ్య, మిదం క్షాత్రం" తమరు పరశురాముల వారి అవతారం.

తిమ్మరుసు—వద్దువద్దు. క్షత్రియప్రభువులను సేవించుకుంటూ కృతార్థుణ్ణి కానివ్వండి నన్ను. మరి ఆలస్యం దేనుంకూ? తమరు దయచెయ్యండి.

పాపారాయుడు—చిత్తం, చిత్తం. రావోయి బాబూ!

(పాపారాయుడూ, నీలమ్మా కదులుతారు)

తిమ్మరుసు—ఒక్క నిమిషంలో నేను కలుసుకుంటాను.

పాపారాయుడు—చిత్తం చిత్తం.

---

పదిహేనో రంగం

(సభామండపంలో ఒక గది. అందులో నాగమ్మా, లక్ష్మమ్మా, తిరుమలమ్మా కూచుని ఉంటారు. ఎదట నుంచుని వియ్యన్న)

వియ్యన్న—చిత్తం చిత్తం. మనవారి కందరికీ ఉప్పందింది. ఎక్కడ ఉండవలసినవా రక్కడ చేరుకున్నారు. పాపారాయడుగారూ, కుమార భూపతిరాయలవారూ చిన్న బావగారి దగ్గిర—(అర్థోక్తి)

నాగమ్మ—కనపడుతూనేఉన్నారు.

వియ్యన్న—ఈగదిగుమ్మంలో సాయుధులై నుంచుని ఉన్న రంగప్పనాయనింగారూ, బలరామనాయనింగారూ, తిరుమలనాయనింగారూ, రామభద్రనాయనింగారూ తమకు అంగరక్షకులు. వారు, ప్రపంచం తలకిందు లయినా, తమకు, అపాయశంక కూడా కలగనివ్వరు.

నాగమ్మ—సంతోషం.

వియ్యన్న—సంకేతధ్వని కావడంతోటే అప్పన్న గారు సింహాసనం ఆక్రమించుకుంటారు. వెంటనే, తక్కిన మనవారు అప్పటి కప్పటికి తగినట్టు వ్యవహారిస్తారు. ఎదటిపక్షంవారి చాకచక్యాన్ని బట్టి విధానంలో మార్పు కలిగినా, అసలు, జరిగే దిదీ.

నాగమ్మ—బాగున్నది. మరి అభూతం మాట?

వియ్యన్న—తిమ్మరాయలవారు పీటలమీదకి వచ్చి రావడంతోటే, యీ సేవకుడు, ఆభూతాన్ని కైదుచేసి ఆసంగతి తమకు నివేదించుకుంటాడు.

లక్ష్మమ్మ—వాణ్ణి, సంకెళ్లు వేసి మహారాణీయెదటికి తేవాలి. మరిచావా తమ్ముడూ?

వియ్యన్న—లేదక్కా లేదు. మహారాణీ! ఈసేవకుడు మరిచిపోలేదు.

నాగమ్మ—మంచిది నాయనా! అది చూస్తేగాని యీకళ్లు చల్లబడవు.

వియ్యన్న—చిత్తం అమ్మా! ఏలినవారి అనుగ్రహానికి పాత్రం అయేలాగున మసులుకుంటాను.

లక్ష్మమ్మ—తమ్ముడూ! దయాదాక్షిణ్యాలు మరిచిపో. బాలుడనీ, స్త్రీ లనీ—ఈ సంకోచాన్ని దగ్గిరికి రానివ్వకు. అసలు, హృదయం, మహారాణీ పాదాల దగ్గిర ఉంచి మరీ వెళ్లు.

వియ్యన్న—ఇంకా చెప్పు డోనా? ఇదివరకే—అంటె, చెప్పు డయితే యీ ప్రయత్నాలకు కారణం యేర్పడిందో అప్పుడే ఆపని చేశాను.

నాగమ్మ—ఎంత మాట సెల విచ్చారు నాయనా? తమరు బ్రాహ్మణోత్తములు. తమ పాదోదకం శిరస్సుల మీద చల్లుకోవలసినవాళ్లం మేము.

లక్ష్మమ్మ—అంతపని మావల్ల నెరవేరాక కదా? తమ్ముడూ! ఇక నువ్వు వెళ్లు.

నాగమ్మ—తమరు దయచేయండి పంతులుగారూ!

వియ్యన్న—ఏలినవారి సెలవు. ... ... ... తమ దాసీలు నలుగురు గుమ్మంలో ఉన్నారు. వాళ్లు ఎప్పటి కప్పుడు సభలో జరుగుతూ ఉన్నది తమకు నివేదిస్తూ ఉంటారు.

నాగమ్మ—మంచిది.

(వియ్యన్న వెళ్లిపోతాడు)

---

పదహారో రంగం

(సభామండపంలోనే మరో గది. ఓబమ్మా, రుక్మిణమ్మా కుర్చీలమీద కూచుని ఉంటారు. రాజవేషంతో తిమ్మరాజు ఓబమ్మ ఒడిలో ఉంటాడు. ఎదటనుంచుని తిమ్మరుసు)

తిమ్మరుసు—నలభై సంవత్సరాలనుంచి ముహూర్తాలుంచుతున్నారు. మన సిద్ధాంతిగారు, ఇంతవరకూ ఇలాంటి ముహూర్తం ఉంచి యెరగ మంటున్నారు.

ఓబమ్మ—అబ్బాయి భవిష్యత్తు జగజ్జేగీయమానంగా ఉంటుం దని నేను మొదణ్ణుంచీ అంటూనే ఉన్నాను. ముహూర్తం అందుకు తగినదే దొరుకుతుంది. ఆశ్చర్యం యెందుకూ?

తిమ్మరుసు—బుల్లిబాబుగారి చరిత్ర విలక్షణంగా ఉంటుం దని నేనూ యెరుగుదును. ఇంతేకాక: దానికి కారణం కూడా నే నెరుగుదును.

ఓబమ్మ—అదేదో సెల విచ్చి నన్ను కూడా సంతోష పెట్టండి.

తిమ్మరుసు—అది తమ పోషకత్వమే. మరేమున్నదీ? మరేముంటుందీ?

ఓబమ్మ—తమ రెప్పుడూ భారం అంతా నామీదే మోపుతారు. తమ రిలా సెల విప్పించడానికి నాదగ్గిర ఏమి విశేషం ఉన్నది పంతులుగారూ?

తిమ్మరుసు—నే నొక్కణ్ణేనా? సామ్రాజ్యం అంతటా యిదే మాట. ఒక్కటి చిత్తగించండి. నగరంలోనే కాక, సామ్రాజ్యం అంతటా యుగంధరప్రజ్ఞావంతులైన సరదార్లూ, మండలేశ్వరులూ వేలున్నారు. విజయనగర సామ్రాజ్యవైభవం చూసి కుమిలిపోతూ ఉన్న పరరాజులు కూడా అనేకు లున్నారు. కాని మహారాజులుంగాగు కైలాసానికి వేంచేసి పదిహేను రోజు లయినా ఒక్కడేనా తిరగబాటు చెయ్యగలిగాడా? ఒక్కడేనా దండెత్తి రాగలిగాడా? తమ ఓజస్వితకు ఇంతకంటె మ రేమి నిదర్శనం కావాలీ?

ఓబమ్మ—పేరు నాదీ. అంతే. తమర్ని చూసీ, తలుచుకునీ అందరూ కుక్కిన పేలయి ఉన్నారు.

తిమ్మరుసు—ప్రభువులో చేవ లేకపోతే మంత్రి ఎంత సమర్థు డయితే మాత్రం యేమి లాభం అమ్మా?

(అప్పు డొక దాసి వస్తుంది)

దాసి—వేళ కావస్తూ ఉన్న దని సిద్ధాంతిగారు మనవిచేసుకుంటున్నారు. పురోహితులవారు ద్వారంలో వేచి ఉన్నారు.

తిమ్మరుసు—అమ్మా! బుల్లిబాబుగారిని తమరూ అమ్మాయిగారూ దీవించి పంపించండి.

ఓబమ్మ—బాబూ! ఇలా రా తండ్రీ! (ఒడిలోనుంచి దింపి తన కభిముఖంగా నుంచోపెట్టుకుంటుంది)

తిమ్మరుసు—బాబూ! బాబయ్యమ్మగారికి నమస్కారాలు మనవి చెయ్యండి.

తిమ్మరాజు—(చేతులు జోడించుకుని) నమస్కారాలు మనవిచేసుకుంటున్నాను.

ఓబమ్మ—నాకూనా! చక్రవర్తివై అఖండవైభవం అనుభవించు.

తిమ్మరుసు—బాబూ! అమ్మగారికి కూడా నమస్కారాలు సమర్పించండి.

తిమ్మరాజు—(తల్లి యెదట నుంచుని) నమస్కారాలు సమర్పించుకుంటున్నాను.

రుక్కమ్మ—నాతండ్రీ! చక్రవర్తివై, మంచి ముహూర్తాన కోమాళ్ల తండ్రివై నూరేళ్లు వర్ధిల్లు.

ఓబమ్మ—బాబూ! మహామంత్రులవారికి కూడా నమస్కారం చెప్పుకో.

తిమ్మరుసు—అమ్మా! అది చాలా అనుచిత మైన పని. ప్రభువు ఎంత చిన్న లయినా, మంత్రి బ్రాహ్మడే అయినా, పెద్ద కూడా అయినా నమస్కారం చెయ్యడం శాస్త్రసమ్మతం కాదు. బాబూ! దయచెయ్యండి.

(తిమ్మరుసు తిమ్మరాజును తీసుకుని వెళ్లిపోతాడు. తెరలో "నమామగ్నే—అగ్నే వర్చః" అంటూ స్వస్తి ప్రారంభం అవుతుంది. అప్పుడు అతిరభసంతో ముందు వియ్యన్నా, తరవాత నలుగురు సైనికులూ వస్తారు. ఓబమ్మా, రుక్కమ్మా "ఓఓ" అని కంగారుపడుతూ లేచి నుంచుంటారు)

వియ్యన్న—(అతిగంభీరంగా నుంచుని, చరున కత్తి దూసి, ఓబమ్మకేసి తీక్ష్ణంగా చూస్తూ) నోరెత్తవద్దు. తమరు మా కైదీలు. కదిలా రంటె అరదండాలు పడిపోతాయి. (సైనికులకేసి గంభీరంగా చూస్తూ) తలుపులు బిగించండి.

(వియ్యన్నా, అతని వెనక సైనికులూ బైటికి వెళ్లిపోతారు)

---

పదిహేడో రంగం

(నాగమ్మగది. నాగమ్మా, లక్ష్మమ్మా, తిరుమలమ్మా కూచుని ఉంటారు)

నాగమ్మ—అలా చూశారా లక్ష్మమ్మగారూ?

లక్ష్మమ్మ—మహారాణీ! చూశాను. ఇక్కడ పురోహితులూ, అక్కడ మా తమ్ముడూ ఒక్కమాటే సంకల్పం చేశారు.

తిరుమలమ్మ—అమ్మా! చూడూ చూడూ!

తెరలో

హర ! మహా— దే—వ

ఒకదాసి—(వచ్చి) మహారాణీ ! మహారాణీ, వియ్యన్నబాబుగారు వాళ్ళు తెలవని ఆవేశంతో సింహానాదం చేశారు. అది యేమిటో, యెందుకో తెలవక అందరూ తెల్లబోయి ఉన్నారు. (వెళ్ళిపోతుంది)

తెరలో

కిల్లల్లల్లల్లా

రెండోదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ! వియ్యన్నబాబుగారు సింహానాదం చెయ్యగానే నీలమ్మగారు కెవ్వున కేక వేసి, కటారి దూసి తిమ్మరాజుగారి మీదకి ఉరికారు. అది చూసి, సాంబశివరాయలవారు, కైజారు దూసి నీలమ్మగారిమీదకి ఉరికారు. (వెళ్ళిపోతుంది)

నాగమ్మ
లక్ష్మమ్మ
తిరుమలమ్మ } అయ్యో !

మూడోదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ ! పాపారాయలవారు, విసిరికొట్టి సాంబశివరాయలవారి కుడిచెయ్యి జబ్బల్లోకి నరికేశారు. వెంటనే, అప్పన్నదొరగారు, జుట్టు పట్టుకుని సాంబశివరాయలవారిని వెనక్కి యీడ్చేశారు. (వెళ్ళిపోతుంది)

నాలుగోదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ! నీలమ్మగారు పొడిచిన పోటుకి తిమ్మరాజుగారి కుడిభుజం దూసుకుపోయింది. (వెళ్ళిపోతుంది)

నాగమ్మ—అయ్యో! పోటు తప్పిపోయిందికాదూ మోసు నేం చేతునమ్మా ?

లక్ష్మమ్మ—నీలం మళ్ళీ పొడవకుండా ఉంటుందా ?

తిరుమలమ్మ—నీలంవరసకు పోటు తగలకుండా ఉండాలికదా ?

మొదటిదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ ! తోటకూరకాడలాగ వాలిపోయిన తిమ్మరాజుగారిని, గోవిందరాజు బావయ్యగారు, దూరంగా తీసుకుపోయారు. (వెళ్ళిపోతుంది)

రెండోదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ ! తోసుకుంటూ వచ్చి, అచ్చుతరాయలవారు, సింహాసనం ఆక్రమించుకున్నారు. జగ్గారాయలవారు, వారిమీదికి లంఘించారు. ప్రతాపరాయలవారు, జగ్గారాయలవారిని అడ్డుకున్నారు. వృద్ధులూ మదపుటేనుగుల్లాగ కుమ్ముకుంటున్నారు. (వెళ్ళిపోతుంది)

మూడోదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ ! వియ్యన్నబాబుగారు, తిమ్మరాజుగారిని ఈడ్చుకుపోయి, ఒక గదిలోకి గెంటేసి, తలుపులు గొళ్ళెం పెట్టించి, విడిపించటానికి వచ్చినవారి నందర్నీ నరుకుతున్నారు. (వెళ్ళిపోతుంది)

తెరలో

పృథ్వీవృత్తం

సుధామధురవాక్సుధాసుముఖ ! నాగమాంబాసుతా !

నాగమ్మ—(ఉలికంచి) అదేమిటి లక్ష్మమ్మగారూ ?

లక్ష్మమ్మ—(ఆలోచిస్తూ) అబ్బాయి—(అర్ధోక్తి)

తెరలో

సుధామధురవాక్సుధాసుముఖ ! నాగమాంబాసుతా !
మధుప్రసవ సాయకస్మయవిరామరమ్యాకృతీ !
దధీచి, పృథు, కామధుక్, ఘనద, దుగ్ధసింధు, ప్రధా
పధరణ పరాయణోజ్జ్వలవదాన్యతాలంకృతా !

నాలుగోదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ ! వందిమాగధులు బావయ్యగారిని కీర్తిస్తున్నారు. అంతా ఆశ్చర్యంతో ద్వారం కేసి చూస్తున్నారు. (వెళ్ళిపోతుంది)

తెరలో

క. శ్రీవేంకటేశ పదస
ద్భావేశిత సదయహృదయ ! హరనిటలనట
త్పావక పరిభావిమహః
ప్రావృత సఖిలాశ ! కృష్ణరాయమహీశా !

నాగమ్మ—ఏమి టంటారు లక్ష్మమ్మగారూ ?

లక్ష్మమ్మ—ఒక్క క్షణం ఓపిక పడదాం.

మొదటిదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ ! మహామంత్రులవారు, చేతులు కట్టుకుని, ద్వారాని కభిముఖంగా నిశ్చలంగా నుంచుని ఉన్నారు. సింహాసనం

మీద కూచుని ఉన్న అచ్యుతరాయలవారు, తెల్లపోతూ లేచి నుంచున్నారు. జగ్గారాయలవారూ, ప్రతాపరాయలవారూ ఎక్కడివా రక్కడ, ఎలా ఉన్నవా రలాగ నిలిచిపోయారు (వెళ్లిపోతుంది)

రెండోదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ! కుమారశ్యామరాయలవారూ, కొండమాడ్డిగారూ అశ్వారూఢులై వచ్చి, గుర్రాలను ద్వారానికి అభిముఖంగా తిప్పి, వాటిమీదే, అలాగే ఉన్నారు. (వెళ్లిపోతుంది)

తెరలో

జయము, జయము, శ్రీకృష్ణదేవరాయసార్వభౌమా! జయము, జయము.

సీ. తొలగిగ ఘూమకేతుక్షోభ జనులకు,
సతిదృష్టిదోషభయంబు వాయ,
కంటకాగమభీతి గడవ, నుద్ధతభూమి
భృత్కోటకిం బెల్ల నెత్తువడగ,
మాయ నఘస్ఫూర్తి, మరుభూము లందును
నెల మూడు వానలు నిండ గురియ,
ఆబాలగోపాల మఖిలసద్వంశమును
ఆనందమున మన్కి నతిశయిల్ల,
గీ. జనుల కెల్లను రామరాజ్యంబు గాగ,
చారుసత్కీర్త్య! యీశ్వరినారసింహ
భూవిభుని కృష్ణరాయ! అభ్యుదయ మొంది
వంపు మీరంగ ధాత్రి పాలింపు మయ్యా!

మూడోదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ! వందిమాగధులు బాబయ్యగారికి స్వాగతగీతాలు పాడుతున్నారు. మహామంత్రులవారు, మెట్లు దిగి ద్వారాభిముఖంగా నడుస్తున్నారు. (వెళ్లిపోతుంది)

నాగమ్మ—లక్ష్మమ్మగారూ!—(అర్థోక్తి)

నాలుగోదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ! భద్రగజారూఢులై శ్రీకృష్ణదేవరాయలవారు వేంచేశారు. (వెళ్లిపోతుంది)

నాగమ్మ—నానాయనే వచ్చాడా?

లక్ష్మమ్మ—బుల్లిబాబే దయచేశారా?

తిరుమలమ్మ—అన్నయ్యగారే వేంచేశారా?

మొదటిదాసి—మహారాణీ, మహారాణీ! బాబయ్య చక్కగా చూస్తున్నారు. గజావరోహణం చేశారు. (వెళ్లిపోతుంది)

నాగమ్మ—నానాయనకు కళ్లు వచ్చాయా?

రెండోదాసి—(వచ్చి) మహారాణీ, మహారాణీ! మండలేశ్వరులూ, సరిదారులూ బాబయ్య పాదాలమీద వాలుతున్నారు. బాబయ్య దేవేంద్రునిలాగ ప్రకాశిస్తున్నారు. బాబయ్యకి సార్వభౌమునికళ పూర్తిగా వచ్చింది. (వెళ్లిపోతుంది)

తిరుమలమ్మ—(ద్వారందగ్గిరికి వచ్చి తొంగిచూసి) మహారాణీ! అదిగో, అన్నయ్య, చుక్కల్లో చంద్రుడులాగ యిక్కడికి యించక్క కనబడుతున్నారు. ఇలా దయచెయ్యండి.

నాగమ్మ—నాయనను కళ్లతో చూసుకుందామా లక్ష్మమ్మగారూ?

లక్ష్మమ్మ—అంతకంటే మనకు కావలసిం దేమిటి మహారాణీ?

అంతా లేస్తారు

ఈనాటకం జూన్ సంచికలో పూర్తి అవుతుంది

---

# నాగేశ్వరరావుగారు—కన్నడలిపి

అంగీరసులవారిలా అంటున్నారు.

"ఇంక మనను కన్నడలిపిని అవలంబించిన బాగుండు నేమో. "ఆంధ్రపత్రిక" మెల్లిమెల్లిగా కన్నడలిపిని పరిచయము చేయుచున్నది. ఒక్క మారు మార్చుట కాపత్రికకు సాహసము లేదు. "ప్రబుద్ధాంధ్ర" సకాలమునకు విమర్శించెను గాని దానిని సమర్థించువా రేరి? అమ్మ! నాగేశ్వరరావుపత్రిక. అయితే: ఆయన ఏమి చేసినా అమోదించవలసిన దేనా? పంతులుగారు, ఆహ్వానించినంతనే మారు మాలోచించక బెంగుళూరు వెళ్లి నేషనల్ ఫౌండ్రీకి ప్రారంభోత్సవము సలుపుటయు, దాని నాంధ్రపత్రిక ద్వారా పరిచయము చేయుటయు జరుగుచున్నది. "ప్రబుద్ధాంధ్ర" తప్పితే మరి ఏయితరపత్రిక గాని, వ్యక్తిధైర్యముగా గాని అది న్యాయము కాదని సూచించువారు లేకపోయిరి. కన్నడులకు పూర్వపులిపి తెనుగులిపియే. దానిని "హళేకన్నడ" అందురు. వారు లిపిని మార్చుకొనిరి. అరవలు, కన్నడుల వెనుకనుండ అనుకరించే స్థితి వచ్చినా యేమి? ౨౭-౪-౩౬ గోల్కొండపత్రిక

## ఆంధ్రకళాపరిషత్తు కర్తవ్యం

### గిడుగువారికి గురుస్థానం ఇవ్వాలి

ఏదేశానికైనా, ఏభాషకైనా వర్తిస్తుంది "న రత్న మన్విష్యతి మృగ్యతే హి తత్"

అన్న కాళిదాసువాక్యం. రత్నం ఉంటుందంటే వెతుక్కుంటూ వస్తారు. ఆక్స్‌ఫర్డువాళ్లు రాధాకృష్ణగారిని వెతుక్కుంటూవచ్చారు. కలకత్తా విశ్వవిద్యాలయంవాళ్లు రవీంద్రనాథ టాగూర్ గారిని, బెంగుళూరువాళ్లు రామన్ గారిని వెతుక్కుంటూ వెళ్లారు. ఎందుకు? దేశంలో వ్యక్తిగతంగాఉన్న మహాజ్ఞానాన్ని ప్రజాగతంగా చేయడానికి. ఎవరైనా సంవత్సరాల తరబడిని ఒక మహాకృషి చేశారంటే, ఆకృషిఫలితాన్ని కళాపరిషత్తులవాళ్ళు సంగ్రహించాలి వాళ్లకోపియంతో ప్రసక్తి ఏమాత్రం ఉన్నాను. దాన్ని విద్యార్థుల ద్వారా దేశానికి, లోకానికీ ఇవ్వాలికదా!

ఆంధ్ర కళాపరిషత్తువారికి తెలుగుభాషతో ప్రసక్తిఉంది. ఆతెలుగుభాషలో గిడుగు రామమూర్తి పంతులుగారు చేసినకృషి ఎంత గొప్పదో లోకానికే తెలుసును. దగ్గరదగ్గర ఇరవైఅయిదు సంవత్సరాలు వారు ఏకదీక్షతో ఈకృషి సాగించారు (సామాన్యమేధావంతులు ఒక నెలరోజులలో చేసే కృషిని వీరు ఒక్కరోజులో చేస్తారు. అదీ వారిగుణవిశేషం.) అపూర్వమైనటువంటివెన్నో, అమోఘమైనటువంటివెన్నో, అనేక సంగతులను వారు సంగ్రహించారు. ఆరితేరిన ఉపాధ్యాయులు. సునిశితబుద్ధులు. సంగ్రహించిన విషయాన్ని చక్కగా నేర్పడానికి ఏర్పాటు చేయగలవారు. అట్టి మహాకృషిఫలితాన్ని కళాపరిషత్తువారు ఇంతవరకూ ఉపయోగించుకోకుండా ఉండడం చాలా దుఃఖకారణం. ఇప్పుడు సంపూర్ణాంధ్రత్వం కల రామలింగారెడ్డిగారి ఆధిపత్యంలో నయినా ఈలాంటి కొరతలు తీరుతాయని పూర్ణ ఆశతో నున్నాము. వీరియాజమాన్యంలో ఆంధ్రభాషకి తగిన ప్రాపు దొరుకుతుందని ఉబలాటం. కలకత్తావాళ్లలాగే వీళ్ళున్నూ రామమూర్తిగారిని కళాపరిషత్తులోకి తీసుకోడానికి ప్రయత్నిస్తారని మా నమ్మకం. వారి వయసుని తెలిసినవాళ్లకి ఈ పనిచేయడంలో ఆలస్యానికి అవకాశంలేదని వేరేచెప్పనక్కరలేదు. ఈ జూలయిలో పరిషత్తుని తెరుస్తారు. అలోగా రామమూర్తిగారు తెలుగుపీఠాన్ని అధిష్ఠిస్తారన్న సంతోషవార్త ఆంధ్రులకు వినబడునని మా విశ్వాసము. ఆంధ్రకళాపరిషత్తు తన కర్తవ్యాన్ని చేసి ధన్యం కావాలి.

తాపీ ధర్మారావు, బి. ఏ.
ఒక్షి నారాయణరావు, యం. ఏ., యల్. యల్. బి.
గూడవల్లి రామబ్రహ్మం,
జి. యల్. యన్. చౌదరి, యం. ఏ.
శ్రీ శ్రీనివాస శిరోమణి.

## చిలుకూరి వీరభద్రరాయజయంతి

ఈవిషయంలో, యీపత్రికలో, యిదివరలో కొన్ని ప్రకటనలు చెయ్యబడి ఉన్నాయి. ఇప్పుడు పని ప్రారంభిస్తున్నాను.

మా విన్నపం చూసి, చరిత్రచతురాననులైన శ్రీ వీరభద్రరావుపంతులుగారిని సత్కరించడంలో దేశీయులు చాలా ఉత్సాహం చూపిస్తున్నారు. అనేకులు మంచిమంచి విరాళాలు వాగ్దానం చేస్తున్నారు.

జూన్ నెలలో సంపుటం అచ్చు ప్రారంభం అవుతుంది. గొప్పగొప్ప పరిశోధకుల రచనలు వస్తున్నాయి.

ఇప్పటికి ఈకింది విరాళాలు రెండూ మాకు చేరాయి.

౧ ఓగిరాల సుబ్బారావుగారు
తెనుగుపండితులు హైదరాబాదు ౫-౦-౦
౨ డాక్టరు మల్యాల వేంకటసూర్యప్రకాశంగారు
గవర్నమెంటుమెడికల్ ఆఫీసరు,
పోరుమామిళ్ల కడపజిల్లా ౫-౦-౦

తమకు తామై, ఈనిధికి శుభప్రారంభం చేసిన ఈ మహాశయులకు కృతజ్ఞత విన్నవిస్తున్నాను.

ఇదివరలో వాగ్దానం చేసి ఉన్నవారూ, తక్కినవారూ ఉత్సాహపరిమితాలైన విరాళా లిచ్చి శ్రీ వీరభద్రరాయజయంతిని జేగీయమానంగాజరిగించకోరుతున్నాను.

దీనికి సంబంధించిన లెక్కలు ఎప్పటి కప్పుడు ప్రబుద్ధాంధ్రలో ప్రకటిస్తూ ఉంటాము.

ఇట్లు
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
కార్యకర్త
ఇన్నిస్‌పేట—రాజమండ్రి

# వ్యాఖ్యానములు

## యువకులారా! చూస్తారేం?

ఆంధ్రులలో విమర్శ అధికం అని ఒక నింద ఉన్నది.

నిజమే. మనలో విమర్శ యెక్కువే.

మనలో అంటే ఆంధ్రయువకులలో అన్నమాట.

కాని యిది దుర్గుణం కాదు.

లోటు కనపడ్డప్పుడు అది పైకి చెప్పకపోవడం దుర్గుణం.

సగంసగం చెప్పడం—సగం చెప్పక తెల్లమొగం వెయ్యడం-ఇదీ దుర్గుణం.

అంతే కాని, లోటుంటూ ఉంటే ఎందుకు చెప్ప కూడదూ?

మన నాయకులలో అనేకులు కుళ్లుముద్దలు.

ప్రారంభంలో, వారి కుళ్లు బైటపెట్టడానికి అప్పటి వారు—ముఖ్యంగా యువకులు జంకారు.

అంచేత, మన నాయకులు, కుళ్లుతోనే బలిశారు.

ఇవాళ శస్త్రం చేసి చూడండి. వారి హృదయా లన్నీ కుళ్లిఉన్నాయి.

వారి శరీరా లన్నీ రక్తమాంసాలతో కాక, కుళ్లుతో ఘనీభవించి ఉన్నాయి.

అంచేతే వారివల్ల యేపనీ కావడం లేదు.

వారు ప్రతీదానికీ సిద్ధపడతారు; కాని సగంలో, కుళ్లు ప్రకోపించి వారి నరాలను బిగపట్టేస్తుంది.

సరి. ఇక వారి ప్రయత్నం కుళ్లిపోతుంది.

పాములలో కొన్ని కుళ్లు పోడ లున్నాయి. అవి తాకితే సజీవజంతువుల శరీరాలు కుళ్లిపోతాయి. అలాగే, యీపెద్దల చేతులు పడ్డ ప్రతీ ఉద్యమమూ కుళ్లి కంపెత్తి పోతుంది.

ఈకుళ్లువల్లనే వారు, ఒకర్ని చూసి ఒకరు ఓర్వలేక పోవడం.

ఈకుళ్లువల్లనే, వారు, ఇతర్లతో, ఒకరిమీద ఒకరు చాడీలు చెప్పుకోవడం.

ఈకుళ్లువల్లనే, వారు, ఒకరు చేసే పనికి ఒకరు విఘాతాలు కల్పించడం.

ఈకుళ్లువల్లనే, వారు, ఒకర్ని ఒకరు పైకి రాకుండా అదిమిపెట్టడం.

ఎటు చూసినా, ఎక్కడ చూసినా, ఎప్పుడు చూసినా తెనుగుపెద్దల్లో ఈకుళ్లు హద్దూపద్దూ లేకుండా కనబడుతూ ఉన్నది.

ఈకుళ్లుతో యువకుల ముక్కులు బద్దలాసిపోతున్నాయి.

అడుగు ముందుకు వేదా మంటే యీవృద్ధుల కుళ్లు పొట్టలు అడ్డు.

కాని యిక ఆగదు.

యువకుడు మట్టిముద్దలాగ పడి ఉండలేడు.

పైగా, కాలపురుషుడు ఛెళ్లున కొరడా విసురుతున్నాడు.

ఇంకేమున్నదీ?

ఇక విమర్శలు పెరుగుతాయి.

ఇంకా—యింకా—పెరిగిపోతాయి.

వృద్ధులు, యువకుల పోట్లతో తుక్కుతుక్కయి పోవడంతప్ప వేరే గతి లేదు.

## ఉత్తరం ఉత్తరమే. దక్షిణం దక్షిణమే

మొన్న లక్నోలో జరిగిన కాంగ్రెస్సమావేశంలో, డాక్టరు పట్టాభిసీతారామయ్యగారని అధ్యక్షపీఠం యెక్కించా లని మనలో చాలామంది ఆరాటపడ్డారు; కాని గాంధిగారి అనుగ్రహంవల్ల అపదవిని పడసిన జవహర్‌లాల్ గారు, పట్టాభిసీతారామయ్యగారిని వర్కింగుకమిటీలోనుంచి కూడా తీసేశారు.

జవహర్‌లాల్ గారి భూగోళంలో తెనుగుదేశం లేనట్టుందన్నారు తెన్నేటి విశ్వనాథంగారు. వారు బాగా ఆలోచించలేదు. ఏమంటే? జవాహర్‌లాల్ గారి భూగోళంలో వింధ్యకు దక్షిణాన, అసలు, భూమే లేదు.

కాగా, పోగా, గాంధిగారి వియ్యంకుణ్ణి గురించి యెవరూ యేమీ అనుకోవలసిన పని లేదు.

ఉచితంగానే ఉన్నది.

మనవాళ్లు కనిపెట్టకుండా ఉన్నారు; గాని దాక్షిణాత్యుల విషయంలో ఔత్తరాహుల అందరి దృష్టీ యిలాగే ఉంటూ ఉన్నది.

కాంగ్రెస్సు చరిత్ర విప్పండి. మొదణ్ణుంచీ దాన్ని ఔత్తరాహులే నడుపుతున్నారు.

ఔత్తరాహులే దాన్ని తమ పిడికిట యిరికించుకుని ఉన్నారు.

ఇవాళే యేమీ?

ఔత్తరాహులు దాక్షిణాత్యులను ఎప్పుడు సరిగా గుర్తించారూ?

తాము ఆర్యులు, దాక్షిణాత్యులు అనార్యులు. తాము జేతలు, దాక్షిణాత్యులు విజితులు. ఇదీ ఔత్తరాహుల దృక్పథం.

చరిత్ర తీస్తే ప్రతీపుటలోనూ, ప్రతీ పంక్తిలోనూ దీనికిఆధారాలున్నాయి.

కాని, మరచిపోవద్దు.

ఎప్పుడో ఒక కాలంలో, ఏకొద్దిరోజులో తప్ప దక్షిణదేశం యీఔత్తరాహులకు పాదాక్రాంతంగా ఉండలేదు.

ఉత్తరాన వెలసిన సామ్రాజ్యాలకంటే గొప్పసామ్రాజ్యాలు, వాటికి పోటీగా ఇక్కడ వెలిశాయి.

దాక్షిణాత్యులు స్వతంత్రంగా సేకారు. ఔత్తరాహుల పయా ధర్మశిక్షలకు దాక్షిణాత్యులు పడిగాపులు కారు.

కొంతకాలం మొగలాయీలూ, ఇప్పుడు ఆంగ్లేయులూ తప్ప ఉత్తరదేశీయులైన హిందువు లెప్పుడూ దక్షిణదేశంలో తమ జెండా నిలుపుకోలేదు. ఉత్తరదక్షిణాలను పరిపాలించినవా రెవరూ లేరు.

ఇది యుగయుగాలుగా ఉన్న చారిత్రక విషయం. రక్తంలో జీర్ణించుకు పస్తూ ఉన్న సంప్రదాయం.

కాని యిప్పటి దాక్షిణాత్యులలో భావదాస్యం అలుముకుపోయి ఉన్నది.

మనవారు, తమకంటే యేవిధంగానూ ఉన్నతి పొంది ఉండని ఔత్తరాహుల వెనకాల పరుగులెత్తుతున్నారు.

ఔత్తరాహు లిది బాగా గుర్తించారు. కనకనే వారు ఇలాగ, భరతవిద్య ప్రదర్శిస్తున్నారు.

లోకంలో, ఎప్పుడూ. ఎవరూ కూడా ఇంతే.

సర్వసమత్వం అనే మాట ఆత్మగౌరవం లేని వారి నిఘంటువులలో మాత్రమే ఉంటుంది.

దాస్యం అనే మాటకు దాక్షిణాత్యులకు అర్థం తెలిసే ఉంటే అది యిప్పుడు కనపడాలి.

మనకు మెలుకువ కలిగించిన మహానుభావుడు కర్జన్‌ప్రభువు కాదు, జవహర్‌లాల్ నెహ్రూ.

## గవర్నరు కే. వి. రెడ్డినాయడుగారు

ఎర్‌స్కిన్ ప్రభువు సెలవు కాలంలో, సర్. వెంకటరెడ్డినాయడుగారు, మద్రాసు పరగణాకు, నాలుగుమాసాలు గవర్నరుగా నియమించబడ్డారు.

ఆంధ్రబ్రాహ్మణేతరులలో, నాయడుగారు, తమ ప్రతిభకు అనురూపమైన ఉన్నతి పొందుతూ ఉండడం ఉచితంగా ఉన్నది.

వర్కింగుకమిటీ సరిహద్దులలోకి గూడా రాకుండా కొట్టబడుతూ ఉన్న కాంగ్రెస్సాంధ్రులకు, ఇందులో ఉన్న విశేషం గోచరించకపోవచ్చు; కాని, ఏకకాలంలో, ఇద్దరు ఆంధ్రప్రముఖులు, రెండు రాష్ట్రాలకు ప్రభువులు కావడం దేశచరిత్రలో సువర్ణాక్షరాలతో అంకితం కాదగిన సంగతి.

రెడ్డినాయడుగారి భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉన్నది. వారి కోసం, ఉన్నతపదవులు, ఇంకా అనేకాలు కనిపెట్టుకుని ఉన్నాయి.

గవర్నరు రెడ్డినాయడుగారికి మా ప్రశంసలు నివేదిస్తున్నాము.

అయితే, ఒక్కసంగతి.

తమ ఉన్నతిని చూసి, ఆంధ్రులు సంతోషిస్తూ ఉండడానికి కారణం జాత్యనుబంధ మనీ, తాము కూడా జాతియెడల అలాంటి అనుబంధాన్ని తమ చేతలలో చూపించాలనీ నాయడుగారు గ్రహించవలసి ఉన్నది.

## ఈసమర్థనకు పునాది......?


"గాంధీగారి ప్రణాళిక మహత్తరమైనది. గాంధీగారివలె దేశమునకు అవసరమైన ఉత్తమప్రణాళిక యిచ్చువారు మనలో మరెవ్వరును లేరు. మన రాజ్యమును మనము స్వాధీనము చేసుకొనగలుగు బలము మనకు వచ్చునట్లు గాంధిప్రణాళికయే చేయగలదు"

విశాఖపట్నంలో స్వదేశీయవస్తుప్రదర్శనం తెరుస్తూ రామలింగారెడ్డిగారు ఇలా అన్నారు.

రెడ్డిగారు సోషలిస్టుల వాదాన్ని చాలా తీవ్రమైన ధోరణిలో విమర్శించారు. దాని తరవాతి మాటలే యివి.

సోషలిస్టుల ధోరణి తప్పని నిరసించడానికి గాని, ఒప్పని సమర్థించడానికి గాని మేము పూనుకోడం లేదు. ఎంచేతంటే? సోషలిస్టులు తిరగబడేటంతవరకూ మాత్రమే వచ్చారు గాని ధైర్యంతో, సాహసంతో ఒక కార్యక్రమం యేర్పరుచుకుని దాన్ని అనుసరించగల స్థితికి రాలేదు. వారికందరికీ నాయకులనిపించుకొంటూ ఉన్న జవహరులాలుగారియందే స్థిరబుద్ధి కనపడ్డం లేదు.

కాగా, యిక గాంధిగారి ప్రణాళిక. దీనివిషయంలో అంధవిశ్వాసంతో పనిచేస్తూ ఉన్నవారు కొందరు తయారైనారు. గాంధిగారు వెనకంజవేసినా వారింకా నిరుత్సాహపడడం లేదు. గాంధిగారి వెనకంజలో వారికి



మహ త్తర మైన వేదాంతం కూడా గోచరిస్తూ ఉన్నది.

విడిచిపెడదాం. మంచో, చెడ్డో వారి విశ్వాసం అదీ. ఏదేనా ప్రణాళిక ఆచరణలో ఉంచబడా లంటే ఇలాంటి వారు ఉండడం చాలా అవసరం.

కాని, గాంధిగారి ప్రణాళికను, రెడ్డిగారు ప్రశంసించ డంలో అర్థం యేమిటీ? దాని గొప్పతనం ఇంత విప రంగా అవగాహన కావడానికి—లేక—అయినందుకు, రెడ్డి గారు, దాన్ని అనుసరించిం దెప్పుడు?

## కాంగ్రెస్సు మాట్లాడ దేమీ?

"స్వరాజ్యసంపాదనమే సర్వార్థప్రద మనుకొని కొంద రీయాంధ్రరాష్ట్రపుగొడవ పట్టించుకొనకపోయిరి"

తెనాలిలో జరిగిన రెండో గుంటూరుమండలాంధ్ర మహాసభకు అధ్యక్షత వహించి శ్రీ చల్లపల్లిరాజావా రిలా అన్నారు.

ఇంతే అన్నారు.

దీనిమీద ఆంధ్రపత్రిక పెద్ద వ్యాఖ్యానం చేసింది.

"ఇది నిజముగా సాహస మనెదము. స్వరాజ్యము సర్వార్థప్రదము కాదని వీరి తలంపా? నిజముగా చేకూరిన, రాష్ట్రసమస్య పరిష్కారము కాదనియా వీరి భావము? వారే రాష్ట్రసమస్యను మున్ముందుకు తీసుకొని వచ్చి రని తెలుసుకొనగోరెదము. భాషాప్రయుక్తరాష్ట్ర ముల విభజించి ఆదర్శప్రాయముగ నుండునటుల జూపి నది స్వరాజ్యమునకు బాటుపడు కాంగ్రెస్సే" ఇదీ ఆంధ్ర పత్రిక ధోరణి.

దీనికి రాజాగా రేమన్నారో, యేమేనా అన్నారో లేదో తెలవదు.

కాని ఆంధ్రరాష్ట్రప్రస్తావన వచ్చినప్పు డల్లా కాంగ్రె స్సాంధ్రులు ఇలా అంటూ ఉండడం—అంటే కాంగ్రెస్సు భాషైకరాష్ట్రసిద్ధాంతానికి అనుకూలం కాని ప్రతికూలం కాదనీ, స్వయంగా కాంగ్రెస్సు భాషైకరాష్ట్రనిర్మాణం చేసిం దనీ చెబుతూ ఉండడం మామూ లయింది.

కాంగ్రెస్సు ఆంధ్రమండలాలకు ప్రత్యేకత కలిగించడం నిజమే. ఎవరూ కాదనరు.

కాని అదే ఆంధ్రులకు సర్వనాశం కలిగించిందీ. అను కరణపరాయణు లైన కాంగ్రెస్సాంధ్రులు అదే ఆంధ్ర రాష్ట్రం అనుకుని, స్వరాజ్యం అనుకుని, స్వరాజ్యం కంటేనూ పైది అది అనుకుని గుజరాతీల వెనకా, హిందూస్థానీల వెనకా పడ్డారు.

ఇందుకు తోడు, కాంగ్రెస్సాంధ్రులు, ఆంధ్రమహా సభను అణచివెయ్యా లని—నామరూపాలు లేకుండా తొక్కివెయ్యా లని యిప్పటికీన్నీ కూడా చాలా కష్టపడు తున్నారు.

చివరికి మొన్న మొన్న కాకినాడలో జరిగిన ఆంధ్ర మహాజనసభ ప్రత్యేకసమావేశంలో కూడా వారు ఈ విషయంలో చాలా వ్యగ్రోత్సాహం కనపరిచారు.

ప్రస్తుతపక్షంవారిని అర్థంచేసుకోవచ్చు. ఏమంటే? వారి మనస్సులో ఉన్న కారణం యేమయినా, వారు, స్పష్టంగా ఆంధ్రరాష్ట్రం అనవసరమని చెబుతున్నారు. దానివల్ల మనకు నష్టా లున్నాయని వాదిస్తున్నారు.

కనక, ఆంధ్రరాష్ట్రం విషయంలో మనకు వారి ఆశ యేమీ లేదు.

కాని కాంగ్రెస్సువా రలా కాదే!

వారు ఆంధ్రరాష్ట్రం కావా లంటారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే గాని ఆంధ్రులకు వికాసం లేదంటారు. కాని దానిపని యిప్పుడు కాదంటారు.

ఇలా అంటూ, ఆంధ్రమహాసభను చంపివెయ్యాలని ఒక మూల రహస్యాలోచనలు!

పైగా, కాంగ్రెస్సు ఆంధ్రరాష్ట్రనిర్మాణం చేసిందని ముఖపిధానప్రయత్నం.

కాంగ్రె స్సేర్పరిచిన ఆంధ్రరాష్ట్రంవల్ల ఎవరికేమి లాభమూ? అనుకరణముగ్ధు లైన కాంగ్రెస్సువారి కది అర్థం కాదు.

కాంగ్రెస్సాంధ్రులలో భావదాస్యం ఇంకా ప్రబల డానికి, ఇది, గుజరాతీలూ, హిందూస్థానీలూ, చేసిన పన్నాగం.

ఇది చూస్తే తెలవదూ? ప్రత్యేక ప్రాతినిధ్యం వల్ల ఆంధ్రరాష్ట్రానికి కాంగ్రెస్సులో ఏర్పడిన పదవి యేదీ?

జొత్తరాహులకు, ఆంధ్రులలో కాంగ్రెస్సు గద్దె యెక్క తగ్గవాడు కనపడలేదు. వర్కింగుకమిటీలో ఉన్న ఒకణ్ణి కూడా గెంటేస్తే కాని వారికి నిద్రపట్టలేదు.

తన చరిత్ర రాసిన ఆంధ్రుణ్ణి కాంగ్రెస్సు మట్టేసిందా లేదా ? వెనక, తన చరిత్ర రాసిన బంగాళీని కాంగ్రెస్సు ఇలాగే చూసిందా ?

ఇది యిలా ఉండగా;

కాంగ్రెస్సు, భాషాప్రాతికరాష్ట్రసిద్ధాంతం అంగీకరించి, ప్రత్యేకాంధ్రరాష్ట్రాన్ని నిర్మించిందని కూడా వీరు చెబుతున్నారే ? అయితే, తాను నిర్మించిన ఆంధ్రరాష్ట్రాన్ని, దౌరతనం భిన్నాభిన్నం చేస్తే యీ కాంగ్రెస్సు ఏమీ మాట్లాడ దేమీ ?

<u>చల్లపల్లిరాజాగారేనా పూనుకుంటారా ?</u>

"స్వరాజ్యసంపాదనమే సర్వార్థప్రద మనుకొని కొందరీయాంధ్రరాష్ట్రపు గొడవ పట్టించుకొనకపోయిరి. మిగిలినవా రెవరి ప్రయోజనములు వారు సాధించుకొనుచు ఆంధ్రరాష్ట్రమును చల్లగా జారవిడిచి యూరకొనిరి. అంతే కాదు. ఎదురుకూడ తిరిగిరి. ముఖ్యులైనవారిట్లు మూకీభావము వహించియు, వ్యతిరేకపక్షమును చేరియు ఆంధ్రరాష్ట్రోద్యమ బాలికను నట్టేట ముంచివైచిరి"

ఆంధ్రరాష్ట్రోద్యమానికి అపకారం చేసిన వారిని గురించి చల్లపల్లిరాజాగారిచ్చిన పూర్తివివరా లివి.

ఇందులో మూకీభావం వహించినవారు కాంగ్రెస్సు వారు. చల్లగా జారవిడిచి, పైపెచ్చు ఎదురుతిరిగినవారు జస్టిస్సువారు.

అంటే, చాలా ధైర్యంతో యీమాటలు చెప్పిన శ్రీరాజాగారు, ఈరెండుపక్షాలకూ అతీతు లన్నమాట చాలా సంతోషం.

నిజానికి, ప్రముఖులైనవారిలో కొందరు—కొందరు మాత్రమే ఇలాగ స్వవిషయం మరచి ప్రవర్తిస్తూ ఉన్న సమయంలో ఈవిషయం బాహాటంగా చెప్పగలిగిన శ్రీచల్లపల్లిరాజాగారిని మేము చాలాచాలా ప్రశంసిస్తున్నాము.

కాంగ్రెస్సుపక్షం చాలా పెద్ద దంటే అది హిందూ దేశం అంతా లెక్కకు వచ్చినప్పుడే. జస్టిస్సుపక్షం కూడా ప్రముఖమైనదే అంటే అది కూడా మద్రాసు పరగణా అంతా లెక్కపెడితేనే.

తెనుగుమండలాలను మాత్రం పరిశీలిస్తే యీరెండు పక్షాలవారూ అతిస్వల్పసంఖ్యాకులు.

వీరితో ఏవిధమైన జోక్యమూ కలిగించుకోనివారే ఆంధ్రులలో అధికసంఖ్యాకులు.

తాము నాయకత్వం వహించి, అలాంటివారి సందర్శనరంగంలోకి దింపి శ్రీచల్లపల్లి రాజాగారు ఆంధ్రరాష్ట్ర సాధనకు పూనుకుంటారా ?

మేము నిజం చెబుతున్నాము. చల్లపల్లి రాజాగారు కాంగ్రెస్సులో చేరరు. జస్టిస్సులో చేరితే ప్రముఖు లనేకులలో ఒకరుగా మాత్రమే ఉండగలరు.

నిజంగా, వారు, ఆంధ్రోద్యమాన్ని నడపబూనుకుంటే మకుటం లేని సార్వభౌములే అవుతారు.

రాజాగారు నిదానించి చూస్తారని నమ్ముతున్నాము.

ఒక స్పెషల్‌రాజా, ఒక జిల్లాబోర్డు ప్రసిడెంటుగా ఉండడంలో విశేషం ఎంత మాత్రమూ లేదు.

అందులోనూ, ఆంధ్రోద్యమానికి సంబంధించిన ఇలాంటి ఆవేదన కల శ్రీచల్లపల్లి రాజావారు జిల్లా బోర్డును పట్టుకు కూచోడం ప్రశంసాపాత్రం కాదు.

ఒక్క పర్లాకిమిడిరాజాగారు నడుము కట్టి ఓఢ్రరాష్ట్రం సాధించారు.

ఇంతేనా ?

తెనుగు దేశం కూడా ఆక్రమించుకున్నారు.

ఈస్థితిలో ఆంధ్రరాష్ట్రం సాధించడానికి శ్రీచల్లపల్లి రాజాగారు ఎందుకు పూనుకోగూడదూ ?

తమ ప్రతిభకు—తమ ఐశ్వర్యానికి—తమ పలుకుబడికి—తగిన ప్రతిఫలం—అంటే జనామోదం, ఆంధ్రోద్యమం చేపట్టితేనే శ్రీచల్లపల్లి రాజాగారు సంపాదించుకోగలుగుతారు.

## హిందీ భావదాస్యానికి భౌతికరూపం

ఏప్రిలులో, నాగపూరులో, హిందీసాహిత్యసమ్మేళనం యొక్క జూబిలీసమావేశానికి అధ్యక్షత వహించి రాజేంద్రప్రసాదుగారూ, భారతీయ సాహిత్యపరిషత్తు అనే బురఖా వేసుకున్న హిందీసాహిత్యసమ్మేళనానికే అధ్యక్షత వహించి గాంధిగారూ హిందీని ఆకాశానికెత్తివేశారు.

ఆపని వారు చాలా సులభంగానే చెయ్యగలిగారు. ఏమంటే? హిందీలో సర్వవాఙ్మయం ఏమీ లేదు. ఒక్కగానొక్క తులసీదాసు రామాయణం తప్ప అందులో ఏరువే లేదు. గుల్లవస్తువును ఆకాశానికే కాదు, ఇంకా పైకే యెత్తివెయ్యవచ్చును. ఆపని, యిక్కడ, హిందీప్రచారం చేస్తూ ఉన్న హిందీమహాసభపుత్రులు గాంధిగారికంటేనూ, రాజేంద్రప్రసాదుగారికంటేనూ ఎక్కువగా చేస్తూనే ఉన్నారు కూడాను.

ఎవ రెంత ముఖపిధానం చేసినా యిందులో యేమీ గుప్తంగా ఉండిపోవడం లేదు.

ఏమంటే?

హిందూదేశంలో అనేకప్రాంతీయభాష లుండగా, దక్షిణదేశంలో స్వతంత్రమైన భిన్నకుటుంబానికి చెందిన భాష లుండగా, ఆభాష లన్నిటిలోనూ సర్వవిజ్ఞానం సంచితం చెయ్యడానికి యథాశక్తి ప్రయత్నాలు జరుగుతూనే ఉండగా——ఈభిన్న భాషలవారితో ఏమీ సంప్రదించకుండా హిందూస్థానీలూ, ఒక రిద్దరు గుజారాతీలూ చేరి అఖిలభారతీయసాహిత్యపరిషత్తు నేర్పరిచామంటే చెల్లుతుందా? అది హిందీసాహిత్యసమ్మేళనానికి నామాంతరం కాక నిజంగా అఖిలభారతీయసాహిత్యపరిషత్తు అవుతుందా?

పైగా, గాంధిగారూ, రాజేంద్రప్రసాదుగారూ, ఆసభలలో బాధ్యత గల పదవులను నిర్వహించిన తక్కిన వారూ, హిందీ, హిందూదేశానికి జాతీయభాష అంటున్నారు. హిందూస్థానీల దురాశకు ఇంతకంటే ఉదాహరణ వేరే అక్కరలేదు. ఏమంటే?

హిందూదేశంలో ఉన్న భిన్నప్రాంతాలవారి కందరికీ ఎవరిమట్టుకి వారికే జాతీయభాష లున్నవి. ఈస్థితిలో హిందీ జాతీయభాష అంటే అది హిందూస్థానీలకే గాని మరెవరికీ కాలేదు. ఈసంగతి హిందూస్థానీలకు గూడా తెలవనిది కాదు. కనకనే వారు ఈవిషయంలో కాంగ్రెస్సును ఆశ్రయిస్తున్నారు. కాంగ్రెస్సు అంటే హిందూదేశంలో యిప్పుడు కొందరికి అంధవిశ్వాసం యేర్పడి ఉన్నది. వారు, కాంగ్రెస్సుపేరితో హిందూస్థానీలు చేస్తూ ఉన్న దురాక్రమణం గ్రహించలేకుండా ఉన్నారు. అంచేతే హిందూస్థానీలు, హిందూదేశానికి, హిందీ జాతీయభాష అని ప్రచారం చెయ్యగలుగుతున్నారు. అది సామాన్యభాష అంటునే మేము ఒప్పుకొంటాము. అది జాతీయభాష అయితే, యీ ఏప్రాంతంలోనూ ఇతరభాషలు వాడుకలో ఉండేటానికి వల్లకాదు. అవి పూర్తిగా చచ్చిపోవలసి వస్తుంది. ఏమాత్రం సొంతంగా ఆలోచించేవారికేనా హిందీ జాతీయభాష అని అంగీకరిస్తే, హిందీప్రచారకులు తతిమ్మా—ముఖ్యంగా దక్షిణ దేశభాషలను చంపివెయ్యడానికే ప్రయత్నిస్తున్నా రని బోధపడుతుంది.

ఈవిషయంలో గాంధిగారేమీ తక్కువ చెయ్యడం లేదు. దక్షిణదేశభాషలను వారు పూర్తిగా ద్వేషిస్తున్నారు.

ఇంతకీ: హిందూస్థానీలు స్వార్థం కాంక్షిస్తున్నారు. గాంధిగారు భవిష్యత్తు ఏమీ ఆలోచించకుండా పని చేస్తున్నారు.

ప్రాంతీయజాతులవారు ఈకింది విషయాలు బాగా పరిశీలించుకుంటూ ఆత్మగౌరవం నిలుపుకోవలసి ఉన్నది.

౧ ప్రపంచం చూస్తే——ఖండాంతరభాషలను పరిశీలిస్తే మనం సిగ్గుతో తలతీసుకువెళ్లి పొట్టలో పెట్టుకోవలసివస్తుంది.

౨ మనభాషలలో మన జాతుల చరిత్రలు లేవు. మన సంప్రదాయాలకు బలకరమైన విజ్ఞానం లేదు. ప్రపంచంలో మనకూ భాగం ఉన్న దని తల యెత్తుకు

తిరగడానికి మన భాషలలో నవీనవిజ్ఞానం యేమీ లేదు.

౩ సామాన్యభాష అనేది ఏకోటి కొక్కడికో తప్ప జాతిమొత్తంమీద అందరికీ అవసరం లేదు. ప్రతీజాతీ తనభాషలోనే విజ్ఞానం సంపాదించుకోవాలి.

౪ విజ్ఞానం కోసం పరాయిభాషలకు ఎగబాకేవాడి మాతృభాష ఎదుగుబొదుగులు లేక కుళ్లి కంపెత్తిపోతుంది.

౫ సామాన్యభాష మనం నేర్చుకోవాలంటే మన జాతివాడు కానివాడితో—ఇతరప్రాంతీయునితో అవసరం ఐస్తే మాట్లాడడానికే గాని విజ్ఞానం కోసం కాగూడదు.

౬ హిందీ మనకు జాతీయభాష అయితే మనం మన మాతృభాషను పూజించుకోవడానికి వీలులేదు. మన భాషను మనమే చంపుకోవాలి.

గాంధిగారి యెత్తులన్నీ తిరస్కృతాలయిపోయాయి. డిసెంబరు ముప్ఫయివొకట్లు, మన కళ్లయెదట, యెన్నో వెళ్లిపోయాయి. ఇక హిందీ నేర్చుకుంటేనా స్వరాజ్యం వస్తుంది? అయితే, హిందూస్థానీలకు స్వరాజ్యం యెంచేత లేకుండాపోయిందీ?

మనకు భాష లేదూ? దాన్ని వృద్ధిచేసుకోనక్కర లేదూ? దాన్ని అలాగే అట్టేపెట్టి, గాంధిగారు చెప్పారని దేశీయులందరూ హిందీ నేర్చుకోవలసిందేనా?

మాతృభాష మహిమ గుర్తించలేవారి కెప్పటి కేనా స్వరాజ్యం వస్తుందా?

ఉత్తరహిందూస్థానంలో మరెవ రేనా హిందీకోసం యిలాగ దొర్లిపోతున్నారా?

మన మాతృభాషవల్ల యేమీ లాభం లేదనీ, హిందీ నేర్చుకుంటే గాని మనకు ఐకమత్యం రాదనీ—ఇంతకంటే భావదాస్యం ఉంటుందా?

హిందీని మాట్లాడుకునే హిందూస్థానీలలో నేనా ఐకమత్యం ఉన్నదా? మొన్నటి కాంగ్రెస్సు ఏసగరంలో జరపాలో తెగక హిందూస్థానీలు ప్రదర్శించిన భాగోతం మీరు చూడలేదూ?

గిడుగువారికి ఆచార్యపీఠం

రావుసాహేబు, గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారికి, ఆంధ్రకళాపరిత్తులో ఒక పీఠం స్వాధీనం చెయ్యవలసిందని సూచన.

యుక్తంగానే ఉన్నది.

ఆంధ్రభాషకూ, ఆంధ్రవాఙ్మయానికీ సరియైన పీఠం యేర్పరచపోతే యిక దానికి "ఆంధ్ర" అనే విశేషణం యెందుకూ?

అయితే; ఆంధ్రదేశంలో ఆంధ్రవిద్యాపీఠంమీద అభిషేకించదగిన ఆంధ్రవిద్వాన్మణు లనేకు లున్నారనీ, వారిలో రామమూర్తిపంతులుగా రొకరనీ, కనక పంతులుగారికి ఆపీఠం స్వాధీనం చెయ్యవలసిందనీ కాదు.

ఆంధ్రవిద్వన్మణులలో, రామమూర్తిపంతులుగారితో పోల్చదగిన మొనగాడు మరి లేడు.

ఇది ఢంకామీద దెబ్బకొట్టి చెప్పే మాట. కనకనే యీసూచన.

కాని సూచనచేసినవారు, రామలింగారెడ్డిగారిమీద యేమో ఆశపెట్టుకుని ఉన్నట్టున్నది.

ఈరెడ్డిగారిదివరలో చాలాకాలం ఉన్నవారే కాదూ?

అయినా సూచన చేసినవారిని కాదనడంయెందుకూ?

జూలై అంటే యింకెన్ని రోజులు చూడాలీ?

ఒక్కటిమాత్రం చెబుతాము.

ఇలాంటి సూచన ఇదివర కెవ్వరూ చెయ్యలేకపోయారు. ఇప్పుడు చేసినవారిలో కొన్నిదిగ్గజా లున్నాయి. చూదాం.

లక్నో కాంగ్రెస్సు

ఎవరెన్ని చెబితే యేమి లాభమూ?

లక్నో కాంగ్రెస్సు ఆషామోషీగా జరిగిపోయింది.

జవహర్‌లాల్‌గారు సమర్థులే కావచ్చు; కాని అంతర్యంలో మాట. ఆయన అధ్యక్షత వహించడం సోషలిష్టులకు తప్ప తక్కినవారికి ఇష్టం లేదు.

నోఛేంజర్లకీవిషయం గుర్రుగానే ఉన్నది.

పట్టాభి సీతారామయ్యగారి మొదటి బందరు ఉపన్యాసం వినీ, చూసీ ఉన్నవారి కీవిషయం స్పష్టమే అయి ఉన్నది.

నిజంగా, యీసంవత్సరం, గాంధిగారు కలగజేసుకోక పోతే యీపదవి జవహర్‌లాల్ గారికి వచ్చేది కానే కాదు.

జవహర్‌లాల్‌గారు, గాంధిగారి దృష్టి యెక్కడ ముసురుకుంటూ ఉంటుందో ఆయురఫులో—ముఖ్యంగా ఇంగ్లండులో ఖద్దరును దులిపివెయ్యసాగారు.

ఇందులో దాపరికం యేమీ లేదు. జవహర్‌లాల్‌గారెప్పుడూ ఖద్దరును గుడ్డిగా నమ్మలేదు. ఆయన, గాంధిగారి కోసమే దాన్ని స్వీకరించారు.

గాంధిగారు, జవహర్‌లాల్‌గారిని అదుపాజ్ఞల్లో ఉంచుకోవలసివచ్చింది. ఉత్తరాలమీద ఉత్తరాలు తయారైనాయి.

జవహర్‌లాల్‌గారు అధ్యక్షులైనారు.

యుక్తి ఫలించింది. జవహర్‌లాల్‌గారు, గాంధిగారి చేత సరిచూడబడేదాకా తమ అధ్యక్షుకాభిభాషణం పైకి తియ్యలేదు.

కాని యేమయినదీ?

స్వీయసిద్ధాంతం నడి తగ్గిపోయినది. గాంధిగారి పలుకుబడి ప్రతీబంతిలోనూ ముసురుకున్నది.

ఈద్వంద్వస్థితి నెహ్రూగారి అభిభాషణంలో అడుగడుగునా మెరుస్తోంది.

ఇంతేకాదు.

కొన్ని బిగువులు సడిలాయి.

నిజమే. కాని మంత్రిపదవులు స్వీకరించడమా, మానడమా?

ఇది తేలలేదు.

సేతువు మొదలు శీతాచలందాకా ఏకైకసంస్థ అని పేరుపడ్డ అఖిలభారతజాతీయమహాసభ యీచిన్నవిషయాన్ని పరిష్కరించలేకపోయింది.

నిజంగా, ఇది యేమంత గడ్డయినదీ?

కాని అధ్యక్షుని ఏకాగ్రత చలించిపోయింది.

స్వీకరించ మంటే యేమిటో, మాన మంటే యేమిటో?

ఆశ్చర్యకర మైన సంగతి యేమి టంటే? మహాజనసభ, తాను తీర్చలేని సమస్యను పరిష్కరించవలసిం దని చిన్ని సంఘానికి ఆజ్ఞాపించింది.

హైకోర్టుజడ్జీలకు అలవికాని కేసు డిస్ట్రిక్టుమున్సబును పరిష్కరించ మనడం!

బాగుంది.

అయితే: కొత్త శాసనం అమల్లోకి రాకుండా, కాంగ్రెస్సు, తనవారిని, ముగిసిపోతూ ఉన్న శాసనసభలకు పంపితీరవలసిన అవసరం యేమి వచ్చిందో?

---

## పంచరత్నాలు

గాంధిగారు ఎన్ని జాబులు రాసినా కాంగ్రెస్సు అధ్యక్షతవిషయంలో పోటీ మానకపోవడంవల్ల, పట్టరాని కోపం వచ్చి జవహరిలాలునెహ్రూగారు, వర్కింగు కమిటీలో నుంచి పట్టాభిసీతారామయ్యగారిని తీసివేసినారు.

౨

ఇది చూసీ, వినీ కూడా ఆంధ్రకాంగ్రెస్సునాయకులలో చాలామంది "మహా బాగా జరిగిం" దని పరమానందభరితు లైనారు.

౩

ఏది యెలా అయినా, ఆంధ్రదేశం వెనకపడిపోగూడదని ఆంధ్రకాంగ్రెస్సునాయకు లంతా పావలా చందాదారుల సంఖ్య కొన్ని లక్షలకు పెంచాలని గట్టిగా శ్రద్ధపట్టారు.

౪

"పరాభవం అంటే యేమిటో యెరగని ఆంధ్రుల వల్ల కాంగ్రెస్సుకి కలగబోయే ఘృష్టి యేమిటండీ?" అని ఒకానొక తమిళనాటి నాయకుడు గాంధిగారితో మంతనం చేశాడు.

౫

ఆంధ్రపత్రికలలో కొన్ని, సర్. కే. వి. రెడ్డినాయనిం గారికి గవర్నరుపదవి సంక్రమించడం రూపంగా ఆంధ్రజాతికి గౌరవం కలిగితే పొగడా లేకపోయినవి. పట్టాభిసీతారామయ్యగారిని కాంగ్రెస్సు వర్కింగుకమిటీలో నుంచి గెంటివేసి, మరొక ఆంధ్రుడి కేనా ఆపదవి యివ్వకపోవడంద్వారా, ఔత్తరాహులు ఆంధ్రజాతిని అగౌరవపరిస్తే తెగడా లేకపోయినవి. —గౌతముడు

## నవ్యసాహిత్య పరిషత్తు

ప్రబుద్ధాంధ్ర సంపాదకులకు

ఆర్యా! యీనవ్యసాహిత్య పరిషత్తుయొక్క స్థాయి సంఘ సభాధిపతులు శ్రీ శివశంకరశాస్త్రిగా రన్న విషయము లోకవిదితము. యీనాలుగవ నవ్యసాహిత్య పరిషత్తునకు సంబంధించిన సర్వవిషయములు శ్రీ శివశంకరశాస్త్రిగారియొక్క సలహాప్రకారము నిర్వహింపబడినవి. వారు అనుభవజ్ఞులు, కార్యనిర్వాహణాదక్షులు, నవ్యసాహిత్యాభిమానులకు చిరపరిచితులు, స్థాయిసంఘాధిపతులు, నగుట, యీకార్యము వారే అభిమానించుకొని నిర్వహించియుండిరి.

పరిషత్కార్యక్రమమునందు ఆహ్వానసంఘసభ్యులు సావకాశము గల్గినంతవరకును పాల్గొనయేయుండిరి. ఆవిషయము తమరు స్వయముగా నేగి ప్రచురించియే యున్నారు.

యీపరిషత్తునకు విచ్చేసిన పెద్దల కాతిధ్య సత్కారములు జరుపుటలో కాకినాడపౌరులున్నూ, కాకినాడలో జరుపబడిన అఖిలభారతఖాదీ స్వదేశీవస్త్రప్రదర్శనసంఘమువారున్నూ కొరత చూపలే దని మాహృదయపూర్వకవిశ్వాసము.

ఇట్లు

బులుసు వెంకటసుబ్బారావు

కాకినాడ ౪వ నవ్యసాహిత్య సన్మానసంఘాధ్యక్షుడు

౧౪—౩—౩౬ సమయమంత్రి అచ్చన్నపంతులు

కార్యదర్శి

కోటమర్తి చినరఘుపతిరావు

కోశాధ్యక్షుడు.

(ఈలేఖ మాకు యుక్తసమయంలోనే వచ్చినది; కాని నాఅస్వస్థతవల్ల పనులు సరిగా నిర్వహించలేక ఏప్రిలుసంచికలో ప్రకటించలేకపోయాను.

ఈలేఖ సూత్రప్రాయంగా ఉన్నది. కనుకనే అవసరమున విషయమంతా చక్కగా క్రోడీకరించబడి ఉన్నది.

నవ్యసాహిత్య పరిషత్తు నాల్గోసమావేశానికి సంబంధించిన విషయాలు ఈపత్రికలో ఇక ప్రకటించబడవు.

సంపాదకుడు)

---

## హిందీవల్ల తెనుక్కి జరుగుతూ ఉన్న అపకారం

హిందీప్రచారం చెయ్యడానికి ఆంధ్రదేశంలో ఒక ప్రత్యేకసంస్థ యేర్పడింది ట. ఇదివరకే ఆంధ్రదేశంలో హిందీప్రచారం చాలా శ్లాఘ్యంగా జరుగుతూ ఉన్నది ట. దీనివల్ల అది ఇంకా హెచ్చుగా జరుగుతుంది ట. కనుక, ఆంధ్రులు, దీనికి విరివిగా డబ్బు చెల్లించాలి ట.

మేము ఈప్రచారం చేసేవారిని అడుగుతున్నాము.

మన మాతృభాష సరియైన స్థితిలో లేదని మీకు తెలుసునా? దానికి మనం చెయ్యవలసిన సేవలు చాలా ఉన్నాయని మీకెప్పుడేనా తోచిందా? మాతృభాష ఉద్ధరించుకోవలసి ఉండగా, వెచ్చించడానికి వీలయిన డబ్బూ వినియోగపరచడానికి అవకాశం ఉన్నశక్తీ, ఇతర్ల మాయలో చిక్కి ఇతర్ల భాషను వృద్ధిచెయ్యడానికి వినియోగించడం ద్రోహం అని మీకెప్పుడేనా బోధ అయిందా? తన భాషకు పూర్తిగా సభ్యత కలిగించుకోలేనివాడు సామాన్యభాషకోసం పాకులాడడం అర్థం లేని పని అని మీకెప్పుడేనా తట్టిందా? డబ్బే పావనమా? ఇతర్ల డబ్బుకోసం ఆశించి తల్లిని హత్య చెయ్యవలసిం దేనా?

సంపాదకుడు

---

# సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి ⁂ రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు నవలలు—ముచ్చటగూర్చు బొమ్మలతో—ముద్దులొలుకు క్యాలికో యిండుతో—రెండుమాసముల కొక్కచక్కని నవల. నడుమ నడుమ చిన్నచిన్న అనుబంధగ్రంథములు వెలువడుచుండును. చందాదారులకు ప్రవేశరుసుము రు 0—4—0 చందాదారులు ఒకేసారి రు 7—8—0 ను ముందుగా పంపినచో వరుసగా ఆరుపుస్తకములు అన్‌రిజస్టర్డు పార్శిలుగా పంపుదుము.

## ఇంతవరకు వెలువడిన గ్రంథములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 11 ప్రేమసుందరి | 1 8 0 | 25 కుంకుమభరణి | 1 8 0 | 39 అగ్రహారము | 1 8 0 |
| 12 చోరశిఖామణి | 1 8 0 | 26 జాగిలము | 1 8 0 | 40 ఛిన్నహస్తము (1 వ భాగము) | 1 8 0 |
| 13 లక్ష్మీప్రసాదము | 1 8 0 | 27 మొగలాయీదర్బారు 2 భా॥ | 1 8 0 | 41 ఛిన్నహస్తము (2 వ భాగము) | 1 8 0 |
| 14 హత్యారహస్యము | 1 8 0 | 28 సరస్వతి | 1 8 0 | 42 కంకణరహస్యము | 1 8 0 |
| 15 ఫాస్టు (1 వ భాగము) | 1 8 0 | 29 ఆనందాభాయి | 1 8 0 | 43 సంజీవి (1 వ భాగము) | 1 8 0 |
| 16 ఫాస్టు (2 వ భాగము) | 1 8 0 | 30 హత్యాన్వేషణము | 1 8 0 | 44 సంజీవి (2 వ భాగము) | 1 8 0 |
| 17 కుముద్వతి | 1 8 0 | 31 మొగలాయీదర్బారు 3 భా॥ | 1 8 0 | 45 వ్రజరాణి | 1 8 0 |
| 18 చిన్నకోడలు | 1 8 0 | 32 గంగ | 1 8 0 | 46 హత్యాభ్రమ | 1 8 0 |
| 19 రహస్యభేదనము | 1 8 0 | 33 మొగలాయీదర్బారు 4 భా॥ | 1 8 0 | 47 కాశీఖండము | 1 8 0 |
| 20 సింహగడము | 1 8 0 | 34 కోహినూరు | 1 8 0 | 48 సేవాశ్రమము (1 వ భాగము) | 1 8 0 |
| 21 మణిహారము | 1 8 0 | 35 ఆటీన్ మణేలా | 1 8 0 | 49 సేవాశ్రమము (2 వ భాగము) | 1 8 0 |
| 22 మొగలాయీదర్బారు 1 భా॥ | 1 8 0 | 36 అపరిచిత | 1 8 0 | 50 దాసీకన్య | 1 8 0 |
| 23 ఘటనాచక్రము | 1 8 0 | 37 అంతఃపురము (1 వ భాగము) | 1 8 0 | 51 స్త్రీ సాహసము ప్రథమభాగము | 1 8 0 |
| 24 రాజసుందరి | 1 8 0 | 38 అంతఃపురము (2 వ భాగము) | 1 8 0 | | |

## అనుబంధములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 మృత్యురంగిణి | 0 12 0 | 9 యమునాబాయి | 1 0 0 | 17 లలిత | 1 0 0 |
| 2 అభాగిని | 0 12 0 | 10 శ్యామల | 1 0 0 | 18 పెండ్లిదండ | 1 0 0 |
| 3 ఛద్మవేషి | 0 12 0 | 11 కాంతంకథలు (చిన్నకథలు) | 1 0 0 | 19 కథావళి | 1 0 0 |
| 4 విదురుని యుపదేశములు | 1 0 0 | 12 కాలసర్పి | 1 0 0 | 20 నాలుగుకథలు | 1 0 0 |
| 5 కాంచనమాల | 1 0 0 | 13 భారతకథాసారం | 1 0 0 | 21 స్త్రీప్రబోధిక | 1 0 0 |
| 6 సీమంతిని | 1 0 0 | 14 కథాకల్పవల్లి (చిన్నకథలు) | 1 0 0 | 22 ఆదర్శము (1 వ భాగము) | 0 12 0 |
| 7 సుశీల | 1 0 0 | 15 అరక్షణీయ | 1 0 0 | 23 ఉదంకుడు | 0 12 0 |
| 8 శశిరేఖ | 1 0 0 | 16 మాధవి | 1 0 0 | 24 భేతాళకథలు | 0 12 0 |

## నాటకములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 మార్కండేయ | 0 12 0 | 5 షాజహాను | 1 0 0 | 9 దంపతులు | 1 0 0 |
| 2 అహల్యాశాపవిమోచనము | 0 12 0 | 6 నూర్జహాను | 1 0 0 | 10 విజయవిజయం | 1 0 0 |
| 3 మేవారుపతనము | 1 0 0 | 7 దుర్గాదాసు | 1 0 0 | 11 భక్తకుచేల | 1 0 0 |
| 4 వరమాల | 1 0 0 | 8 చంద్రగుప్త | 1 0 0 | | |

 ఈ గ్రంథములు రాజమండ్రీలో కళాభివర్ధనీ పరిషత్తులోను దొరకును.

గొబ్బిచెట్టు :—కోకిలాక్షః - ఇక్షురకః - Asteracanthe Longifolia, Barbria Longifolia, Ruelia Longifolia, Hsgrophila Spinosa.

పరిచయసంజ్ఞ : వజ్రకంటక - వాడిగల ముండ్లు గలది. ఛత్రకః - గొడుగువలె నుండునది.

స్వరూపము — కణుపుకణుపునకు బంతివలె నుండును. బంతిచుట్టును వాడి గల ముండ్లుండును. ఇదియే దీనికి కాయ. ఇందులోనే పూవులు బయలుదేరును. దీనిలోనే గింజ లుండును. దీనిలో నలుపు, తెలుపు పూవులు గల రెండుజాతులు గలవు. పువ్వు కోలగా నుండును. ఆకులు సన్నగను, పొడుగుగను యుండును. దీనిలో తెలుపుపూవులు గలది శ్రేష్ఠమైనది.

గుణములు — తీపిరుచి గలది. శీతవీర్యద్రవ్యము. పైత్యకఫములను హరించును. అతిసారమును పోగొట్టును. బలకరమైనది. రుచిని పుట్టించును. వీర్యవృద్ధికరమైనది. తృప్తిని గలిగించును. ఉబ్బులను తగ్గించును. వాతరక్తమును శమింపజేయును.

ఆకు : ఆకు చేదు తీపియు గల రుచి గలిగి యుండును. ఉబ్బులను, శూలలను, విషమును హరించును. కడుపుబ్బరము, ఉదరరోగములు, పాండురోగమును, వాతమును హరించును.

గింజలు : గింజలు శీతవీర్యమైనవి. మధురరసము గలవి. కొంచెము వగరురుచి కూడ నుండును. వీర్యవృద్ధిని గలిగించును. గురుగుణము కలది. మలబద్ధమును జేయును. గర్భస్థాపన జేయును.

వేరు : వగరు, కారము, చేదును గల రుచిగలిగి యుండును. శీతవీర్యమైనది. కటువిపాకము. మూత్రకృఛ్ర, మూత్రాఘాతములను పోగొట్టును. లఘు గుణము గలది.

ప్రయోగములు

వీర్యవృద్ధికి :— గొబ్బిగింజల చూర్ణమును, దూలగొండి గింజల చూర్ణమును సమానముగ కలిపి తులము చూర్ణము గోరువెచ్చని పాలలో కలిపి పంచదారకూడ చేర్చి సేవించిన, అక్షయమగు వీర్యమును బుట్టించును. (సుశ్రుతము 26 అధ్యాయము)

అశ్మరులకు :—గొబ్బివేరు, పల్లేరువేరు, ఆముదపు వేరును పాలతో నూరి త్రాగిన అశ్మరీరోగములు శమించును.


ఉబ్బులకు :—గొబ్బిచెట్టు సమూలము కాల్చి బూడిద జేసి అది ఆవుపంచితముతో గాని, నీళ్లతో గాని కలిపి త్రాగిన ఉబ్బులు తగ్గును. (చక్రదత్త)

వాతరక్తమునకు :—గొబ్బిఆకు కూర వండుకొని తినుచు, ఆ యాకురసమును ప్రాతఃకాలము సేవించుచుండిన వాతరక్తము హరించును. (వాగ్భటము)

సుఖప్రసవమునకు :—గొబ్బివేరును పంచదారతో కలిపి బాగుగా నమలి అది చెవిలో వేసిన సుఖప్రసవమగును. (వంగసేన-స్త్రీరోగాధికారము)

నిద్రపట్టుటకు :—గొబ్బివేరు, కాసరవేరు, ఉత్తరేణివేరును కషాయముపెట్టి త్రాగిన నిద్రపట్టును. మరియు గొబ్బివేరు తలలో కట్టుకొని పరుండినను నిద్రపట్టును. (హారీతః 16 అ. చి.)

# అమృతాంజనము



అన్ని నొప్పులను

బాధలను కుదుర్చునని

తమకు తెలియును

అయిన తెలియవలశిన దేది!




నేడు దేశమంతటను కుక్క గొడుగుల వలె తలలెత్తిన నకలు మందుల చూచి మోసపోకుండుటయే!

బజారులో కొనుటకు పూర్వము మా ట్రేడు మార్కు గుర్తులన్నిటిని జాగ్రత్తగా పరిశీలించుడు.

# గంధర్వకళ

## రక్తపుష్టి, వీర్యవృద్ధి, నరములకు బిగి కలిగించు తియ్యని లేహ్యము

అనేకులకు మఱల మగతనము కలిగించి మెప్పుపొందినది

గంధర్వకళ—యౌవనము సంఘటించును. శుక్లస్తంభము కట్టును. పుంస్త్వము పెంపుచేయును. కామోద్రేకము కలిగించును. సంభోగశక్తి హెచ్చుచేయును. మనోల్లాసము కూర్చును. ఆనందము కలిగించును. ప్రమేహములను జయించును.

కీళ్ళనొప్పులు, దురదలు, తిమ్మెరలు, పోనాడుటలో గంధర్వకళ ప్రత్యేకశక్తికలది. సవామేహములమీద ఇది చేయుపని అసాధారణమైనది. దీనిని ఎప్పుడును సేవించుచుండినచో ముసలితనము కనబడదు. ఏవ్యాధులును చేరవు. ఇది బాలెంతరాండ్రకును చాల మేలుచేయును. వారి శరీరములకు పూర్వపుబిగి కలిగించును. పౌను రు ౩—౦—౦

# మలయచందనము

## సెగరోగమునకు పేరుపొందిన ఔషధము

పోటీలలో నెగ్గినది. నకళ్ళను చూచి మోసపోకుడు

ఈ క్రూరవ్యాధివలన బాధపడువారికి మా మలయచందనము నాలుగువందల యేండ్లనుండి గురుపరంపరగా వాడబడుచున్నది. ఇది సంస్థానములయందును రాజకుటుంబములయందును వాడుటకు కనిపెట్టబడినది. కావున నే పథ్యము లేదు. పిచికారీతో పనిలేదు. సెగరోగము తగిలినట్లు, మందు పుచ్చుకొనుచున్నట్లు యెవరికీ తెలియగూడదంటే మా మలయచందన మొక్కటే అందుకు తగినది. నకళ్లు బయలుదేరుచున్నవి. పరిశీలించకుండ ఏ యౌషధమును పుచ్చుకోవద్దు. గంధర్వఫార్మసీవారి మలయచందనమే కావలెనని కోరుడు. అనేక వైద్యులు సొంతమందులను విడిచి దీనిని వాడి విజయము, బహుమతులు పొందుచున్నారు. మూడుపూటలలో గుణమిచ్చును. ఎరుపు, తెలుపు, పచ్చసెగలకు ఇది రామబాణము. రస విష గంధకములు చేరని మూలికాయోగము. ఇక్కడకు అక్కడకు పరుగెత్తక నేడే మాకు వ్రాయుడు.

డబ్బీ ౨—౮—౦ దీని కనుపానము చందనతైలము ఔన్సు ౩—౦—౦ రెండును ఖర్చులతో ౬—౦—౦

# నాగరఖండము

అజీర్ణములకు శూలలకు, పరిణామశూలలకు చాల మంచిది. ఆకలిలేకపోవుట, కడుపుఉబ్బరము, నొప్పి, నోట నీళ్ళూరుట కడుపులో మంట, పొత్తికడుపులో పోటు, కండ్లమంట, ఓకిరింత, వాంతులు, పులిత్రేనుపులు, భస్మిక, అరుచి—వీటిని త్వరగా తగ్గించును. విడువకుండ ఒక్కపౌను సేవించినచో ఎట్టి గురుపదార్థమైనను సులభముగా జీర్ణమై, మరల ఆకలి కరకరలాడును. రక్తపుష్టి కలిగించును. పౌను రు ౩—౦—౦

**గంధర్వఫార్మసీ—ఇన్నిస్ పేట, రాజమండ్రి**

రాజమహేంద్రవరము : శ్రీ అడ్డేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారిచే సరస్వతీ పవర్ ప్రెస్‌నందు ముద్రితమై
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది. [illegible]